RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 26 మంగళవారం, ఫిబ్రవరి 20, 2024 పేజీలు : 4

### లోక్‌సభ ఎన్నికలకు 11 మంది అభ్యర్ధులతో ఎస్పీ మరో జాబితా విడుదల

న్యూఢిల్లీ: రానున్న లోక్‌సభ ఎన్నికలకు 11 మంది అభ్యర్ధులతో కూడిన మరో జాబితాను సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) సోమవారం విడుదల చేసింది. రాజకీయ నేతగా మారిన గ్యాంగ్‌స్టర్ ముఖ్తార్ అన్సారీ సోదరుడు అఫ్జల్ అన్సారీని ఘాజీపూర్ నియోజకవర్గం నుంచి ఎస్పీ బరిలో నిలిపింది. ముజఫర్‌నగర్ నుంచి హరేంద్ర సింగ్ మాలిక్ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఇక రమేష్ గౌతం, వీరేంద్ర సింగ్ బహ్రైచ్, చందౌలి నుంచి ఎస్పీ అభ్యర్ధులుగా తలపడనున్నారు.

ఇక అన్లా నుంచి నీరజ్ మౌర్య, మర్ధోయ్ నుంచి ఉషా వర్మ, మిస్రిక్ నుంచి రాంపాల్ రాజ్‌వంశీ, మోహన్‌లాల్ గంజ్ నుంచి ఆర్ చౌధురి, ప్రతాప్‌ఘఢ్ నుంచి ఎస్పీ సింగ్ పటేల్, గొండా నుంచి శ్రేయ వర్మలకు ఈ జాబితాలో ఎస్పీ చోటు కల్పించింది. కాగా, జనవరి 30న 16 మంది అభ్యర్ధులతో ఎస్పీ జాబితాను విడుదల చేసిన సంగతి తెలిసిందే.



## సీఎం రేవంత్‌తో త్రిదండి

# చిన జీయర్ స్వామి భేటీ

హైదరాబాద్: ఆధ్యాత్మిక గురువు చిన జీయర్ స్వామి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. ముచ్చింతల్లో సమతాకుంభ్ ఉత్సవాలకు రావాలని రేవంత్ రెడ్డిని ఆయన ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా రామానుజ జీవిత విశేషాలను చిన జీయర్ వివరించారని సమతాకేంద్ర వర్గాలు తెలిపాయి. ఆయన విజ్ఞప్తికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక చినజీయర్ ఆయనను కలవడం ఇదే తొలిసారి. ఇక భేటీ అనంతరం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్లారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సీఎం రేవంత్ వెంట భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులు ఉన్నారు.

## 563 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల




హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 563 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 23 నుంచి మార్చి 14 వరకు ఆన్‌లైన్‌లోదరఖాస్తులు స్వీకరించనున్నారు. గతంలో విడుదల చేసిన పాత నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ టీఎస్‌పీఎస్సీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. పేపర్ లీకేజీ కారణంగా ఒకసారి ప్రిలిమ్స్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించగా హైకోర్టు రద్దు చేసింది. సరైన నిబంధనలను పాటించకపోవడంతో రెండోసారి ప్రిలిమ్స్‌ను రద్దయ్యాయి. ఇటీవల మరో 60 గ్రూప్-1 పోస్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. గత నోటిఫికేషన్‌లో ఇచ్చిన 503 పోస్టులతో పాటు కొత్తగా కలిపి 60 పోస్టులు కలిపి మొత్తం 563 పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆన్‌లైన్‌లో అప్లికేషన్ల దరఖాస్తుల స్వీకరణ - ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14వ తేదీ వరకు

అప్లికేషన్లు ఎడిట్ చేసుకునే అవకాశం- మార్చి 23 నుంచి 27 వ తేదీ వరకు

ప్రిలిమినరీ పరీక్ష - మే/జూన్ 2024

మెయిన్స్- సెప్టెంబర్/అక్టోబర్ 2024

### ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆధార్ కార్డులు డీయాక్టివేట్ చేస్తున్నారు: మమతా బెనర్జీ

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణ చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన ఆధార్ కార్డుల ను కేంద్రం డీయాక్టివేట్ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎన్‌ఆర్సీని తీసుకువచ్చే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీల కార్డులను డీయాక్టివేట్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో ఆమె రిపోర్టర్లతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆధార్ కార్డుల డీయాక్టివేషన్ గురించి ప్రధాని మోదీకి లేఖ రాయనున్నట్లు ఆమె తెలిపారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎందుకు భారీ సంఖ్యలో ఆధార్ కార్డులను డీయాక్టివేట్ చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

# ఢిల్లీలో రాజ్యాంగ సంక్షోభం : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో తీవ్రమైన రాజ్యాంగ సంక్షోభం తలెత్తిందని, తమకు బీజేపీ నుంచి బెదిరింపులు, ఒత్తిడులు ఎదురౌతున్నందున తాము పనిచేయలేమని అధికారులు చేతులెత్తేస్తున్నారని ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సోమవారం వెల్లడించారు. అసెంబ్లీలో ఆయన ఈ విషయం వివరించారు. ఢిల్లీలో వేరే పార్టీ అధికారంలో ఉన్నందున ఈ సమస్య తలెత్తి ఇక్కడి రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిస్థాయి అధికారం లేకుండా చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీ కి ఢిల్లీలో ఎన్నికైన పార్టీ తన పనిచేయడం ఇష్టం లేదని వ్యాఖ్యానించారు. నీటి బిల్లులను సరిచేసే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని కొందరు అధికారులు బీజేపీ నుంచి వచ్చే బెదిరింపుల వల్ల అడ్డుకుంటున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు. అయితే బీజేపీ నుంచి తక్షణం స్పందన కనిపించలేదు. ఈ పథకం క్లియరెన్స్ కోసం అధికారులను ఆదేశించాలని లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. వన్‌టైమ్‌సెటిల్‌మెంట్ పథకం వల్ల 10.5 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందుతాయని ఆయన వివరించారు.



ఢిల్లీలోని అధికశాతం జనాభా తప్పుడు బిల్లులు, ఎక్కువ ఛార్జి బిల్లుల బాధితులని పేర్కొన్నారు. అందుకనే ఈ బిల్లులను సవరించేందుకు తాము వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని గత ఏడాది జూన్‌లో ప్రవేశ పెట్టామని, అది వెంటనే అమలు కావలసి ఉందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోందని, కానీ ప్రతిపక్షబీజేపీ ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదని, అసెంబ్లీలో తమకు అసెంబ్లీలో మూడు లేదా ఎనిమిది సీట్లు తగ్గేలా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఆరోగ్య సేవలను కూడా ఆపడానికి వారు ప్రయత్నిస్తున్నారని, అనేక మొహల్లా క్లినిక్‌లకు అద్దెలు కూడా చెల్లించడం లేదని కేజ్రీవాల్ చెప్పారు. "మీ కుమారుడు కేజ్రీవాల్ బతికి ఉన్నంతకాలం బీజేపీ ముందు గోడలా అడ్డంగా ఎదుర్కొంటాడని" వ్యాఖ్యానించారు.

## ఎవరితో పొత్తు లేదు...

# ఒంటరిగానే పోరు



లక్నో: బీఎస్పీ నేత మాయావతి క్లారిటీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరి పోరు చేయనున్నట్లు వెల్లడించారు. ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదన్నారు. తమ పార్టీ స్వంతంగానే ఎన్నికల బరిలో దిగుతుందన్నారు. ఎన్నికల వేళ వస్తున్న ఊహాగానాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె తమ పార్టీ కార్యకర్తలను హెచ్చరించారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె దీనిపై ఓ పోస్టు చేశారు. తమ పార్టీపై కొందరు పొత్తు గురించి రూమర్లు చేస్తున్నారని, అంటే తమ ప్రమేయం లేకుండా ఎవరి గెలువరన్న విషయం స్పష్టం అవుతోందని ఆమె అన్నారు. ప్రజల ప్రయోజనం, సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో ఒంటరిగానో పోటీ చేయనున్నట్లు మాయావతి తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీతో బీఎస్పీ పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే.

## అప్పటి వరకు బస్సుల కొరత తప్పదు : మంత్రి పొన్నం ప్రభాకర్



రాజన్న సిరిసిల్ల : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం బోయి నపల్లి మండల కేంద్రంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. రానున్న రోజుల్లో డబల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేస్తామన్నారు. ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. గాంధీజీ, ఛత్రపతి శివాజీల ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆరు వేల బస్సులు కేటాయించామని పేర్కొన్నారు. అందుకే గ్రామాల్లో ఈ నెల 25 వరకు బస్సుల కొరత ఉంటుందని తెలిపారు. నేను ఎంపీగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధి నేటికీ కనిపిస్తుందని చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# నేను ఎక్కడికీ వెళ్లడం లేదు

### - పార్టీ మార్పుపై స్పందించిన కమల్ నాథ్



న్యూఢిల్లీ: మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు గత మూడు రోజులుగా జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఆయన త్వరలో బీజేపీలో చేరబోతున్నారంటూ ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే, పార్టీ మార్పుపై కమల్‌నాథ్ తాజాగా స్పందించారు. తాను కమలం పార్టీలో చేరడం లేదని, హస్తం పార్టీలోనే కొనసాగుతానని సోమవారం స్పష్టం చేశారు. న్యూఢిల్లీలోని నివాసంలో తన మద్దతుదారులతో జరిగిన సమావేశంలో పార్టీ మార్పుపై క్లారిటీ ఇచ్చారు. కాగా, కమల్ నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడటం లేదని ఆ పార్టీ నేతలు ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కమల్ నాథ్ బీజేపీలో చేరడం లేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితు పట్వారీ ఆదివారం తెలిపారు. తాను ఆయనతో మాట్లాడినట్లు చెప్పారు. అలాగే కమల్ నాథ్‌కు కాంగ్రెస్ పార్టీతో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేశారు. గాంధీ కుటుంబంతో కమల్ నాథ్‌కు ఉన్న అనుబంధం తిరుగులేనిదని, ఆయన కాంగ్రెస్ భావజాలంతో జీవించారని, చివరి వరకు కాంగ్రెస్‌తోనే ఉంటారని జితూ పట్వారీ అన్నారు. కాగా, గత కొన్ని రోజులుగా హస్తం పార్టీపై కమల్‌నాథ్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. కమల్‌నాథ్ చింధ్వారా స్థానం నుంచి తొమ్మిది సార్లు ఎంపీగా చేశారు. ప్రస్తుతం అదే చింధ్వారా ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర ఓటమితో కాంగ్రెస్ అధిష్ఠానం ఆయన్ను పీసీసీ అధ్యక్ష పదవి నుంచి తప్పించింది. పీసీసీ అధ్యక్షుడిగా తొలగించిన విధానంపై కమల్‌నాథ్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కుమారుడితో కలిసి ఆయన హస్తం పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారని, త్వరలోనే బీజేపీలో చేరబోతున్నారంటూ ప్రచారం జరిగింది.

## కాంగ్రెస్‌కు భారీ షాక్....

### కాషాయ పార్టీలో చేరిన ప్రముఖ గిరిజన నేత



జైపూర్ : లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రముఖ గిరిజన నేత మహేంద్రజిత్ మాలవ్య కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి కాషాయ తీర్థం స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, బీజేపీ అనుసరిస్తున్న విలువలకు ఆకర్షితులై ప్రముఖ గిరిజన నేత మహేంద్రజిత్ సింగ్ మాలవ్య కాషాయ పార్టీలో చేరుతున్నారని రాజస్థాన్ బీజేపీ చీఫ్ సీపీ జోషి తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో గిరిజన ప్రాంతాల్లో గణనీయ అభివృద్ధి చోటుచేసుకుందని మాలవ్య స్వయంగా వెల్లడించారని చెప్పారు. ఆదివాసీ మహిళను దేశానికి రాష్ట్రపతిగా ఎంపిక చేయడం మోదీ సమర్ధ నాయకత్వానికి ప్రతీకని మాలవ్య పేర్కొనడం ప్రశంసనీయమని అన్నారు.

ఇక దేశంలో కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితి ఎదురవుతోందని పార్టీని వీడేముందు మాలవ్య ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విలువలను కోల్పోయి కొద్దిమంది చేతుల్లో బందీగా ఉందని అన్నారు. మాలవ్య కొంతకాలంగా కాంగ్రెస్ నాయకత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారు. ఆయన ప్రస్తుతం బన్‌స్వర జిల్లా బగిదొర అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

# 6 వేల కోట్లతో... రెన్యూ సిస్ ఇండియా పరిశ్రమ




హైదరాబాద్: తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ స్థాయి సంస్థ ముందుకొచ్చింది. రూ. 6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో సోలార్ పివి మాడ్యూల్, పివి సెల్స్ తయారీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూ సిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం నాడు ఒప్పందం కుదుర్చుకుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లోని ఫ్యాబ్ సిటిలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...కర్నాటక, మహారాష్ట్రలో ఆ సంస్థకు తయారీ యూనిట్లు ఉన్నప్పటికీ అదిపెద్ద తయారీ యూనిట్‌ను హైదరాబాద్ లో నెలకొల్పాలన్న ఆ సంస్థ నిర్ణయం సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గానూ కావాల్సిన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా హైదరాబాద్ సోలార్ పరికరాల తయారీకి హబ్ గా మారుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీని ప్రోత్సహిస్తుందని, ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తామని, దీని కోసం సమగ్ర ఇంధన పాలసీని రూపొందిస్తున్నామన్నారు.

## సంపాదకీయం

# గోప్యతకు చెల్లుచీటీ

ఆరేళ్ళుగా ఉన్న ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగానికి వ్యతిరేకం అంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం ప్రకటించింది. వ్యక్తులు, సంస్థలు రహస్యంగా, ఎంత మొత్తాన్ని అయినా రాజకీయపార్టీలకు ఇవ్వగలిగే అవకాశం ఉన్న ఈ విధానం ప్రజల ప్రాథమిక హక్కులను అతిక్రమిస్తున్నదని సుప్రీంకోర్టు అభిప్రాయం. పథకాన్ని రద్దుపరచడంతో పాటు, ఇక బాండ్ల అమ్మకాన్ని నిలిపివేయాలని, 2019 నుంచి ఇప్పటివరకూ జారీ చేసిన బాండ్ల వివరాలు, అంటే, కొనుగోలుదారు బాండు విలువతో కూడిన సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6వతేదీలోగా అందించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కోర్టు ఆదేశించింది. ఎన్నికల సంఘం ఆ సమాచారాన్నంతా మార్చి 31వతేదీలోగా తన వెబ్‌సైట్‌లో ఉంచాలి. ఇంకా నగదుగా మార్చుకోని బాండ్లను రాజకీయపార్టీలు వెనక్కు ఇచ్చేయాల్సి ఉంటుంది. మొత్తంగా ఈ గొలుసుకట్టు చర్యల ద్వారా సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల విధానం నీతిబాహ్యమైనదీ, లోపభూయిష్టమైనదీ అని తేల్చిచెప్పింది. ఈ తీర్పును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్వాగతిస్తూనే, కొత్త ఎత్తుగడలు, కుటిలయత్నాలు వద్దని మోదీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. పారదర్శకతకు పాతరేస్తున్నదంటూ ఈ పథకాన్ని సుప్రీంకోర్టు రద్దుచేస్తే, రాజకీయ విరాళాలలో పారదర్శకతను పెంచేందుకే ఈ బాండ్లు తెచ్చామని బీజేపీ నాయకులు వెంటనే సమర్థింపు వ్యాఖ్యలు చేయడంతో, ఓ ఆర్డినెన్సు ద్వారా ఈ తీర్పును రద్దుపరచడానికి బీజేపీ ప్రయత్నిస్తుందన్న అనుమానం ఖర్గేకు కలిగి ఉండవచ్చు. విపక్షాలు సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించాయి. ఎన్నికల బాండ్ల ద్వారా ఇప్పటివరకూ అధికార బీజేపీ ఒక్కదానికే దేశంలోని ముప్పై రాజకీయపక్షాల కంటే ఎక్కువ మొత్తం ముట్టిన నేపథ్యంలో, వాటికి ఆ మాత్రం అక్కసు ఉండకపోదు. అధికారపక్షానికి అధికారికంగా లంచం ఇవ్వడానికి ఈ విధానం దోహదపడుతున్నదని కాంగ్రెస్ ఆరోపిస్తున్న నేపథ్యంలో, ఈ పథకాన్నే కాక, దానికి పునాదులువేసిన ఐటీ, కంపెనీ చట్టాల్లో సవరణలను సైతం సుప్రీంకోర్టు కొట్టివేయడం దానికి ఉత్తేజాన్నిచ్చింది. ఇక, పిటిషనర్ల వాదనలతో కోర్టు చాలా అంశాల్లో ఏకీభావం ప్రకటించడం విశేషం. ప్రధానంగా బీజేపీకీ, ఆ తరువాత రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలకే ఎక్కువ మొత్తాలు వెడుతున్నందున అది క్విడ్‌ప్రోకోకు అవకాశం ఇస్తున్నదని, ఈ విధానం అన్ని పార్టీలకూ సమన్యాయం చేయడం లేదన్న వాదన కోర్టుకు నచ్చింది. ఏ రాజకీయపార్టీకి ఎవరు ఎంత విరాళం ఇచ్చారన్నది ప్రజలకు ఎలాగూ తెలియకపోగా, బ్యాంకునుంచి ఆ వివరాలు తెలుసుకోగలిగే అవకాశం అధికారంలో ఉన్నవారికి ఉండటం, విపక్షాలకు లేకపోవడం అక్రమం, ప్రమాదకరం అని కోర్టు గుర్తించింది. అధికారపార్టీకే అధిక విరాళాలు ఎందుకు అందుతున్నాయి, ఎన్నికల సంఘమే బాండ్ల నిధులన్నీ సేకరించి అన్ని పార్టీలకూ పంచవచ్చును కదా అని న్యాయస్థానం గతంలో ప్రశ్నించినప్పుడు, అప్పుడు అసలు విరాళాలే రావు అని సొలిసిటర్ జనరల్ ఓ మాటన్నారు. భూరి విరాళాలు ఎవరికి ఎందుకు అందుతాయో కోర్టుకు తెలియకపోదు. ఏడు దశాబ్దాలుగా రాజకీయ విరాళాలకు సంబంధించి ఒక చక్కని, పారదర్శకమైన విధానాన్ని తయారుచేసుకోలేకపోయాం, దీనితో పాపప్రక్షాళన సాధ్యం అంటూ నాలుగుకీలకమైన చట్టసవరణలతో, ఏమాత్రం జవాబుదారీతనం లేని ఈ బాండ్ల విధానాన్ని ప్రభుత్వం తెచ్చింది. దేశీయ కంపెనీలకు శక్తికి మించి విరాళాలు ఇవ్వగలిగే అవకాశంతో పాటు, విదేశీ కంపెనీలు సైతం గోప్యంగా నిధులు ధారపోసేందుకు వీలుకల్పించింది. బాండు కొన్నవారికీ, నగదుగా మార్చుకుంటున్న పార్టీకి మధ్య ప్రతీదశలోనూ గోప్యత వచ్చిచేరింది. ఎన్నికల సంఘానికి లెక్కలు అప్పచెప్పాల్సిన అవసరం రాజకీయపార్టీలకు లేకుండా పోయింది. ఆదిలో ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ఈసీ అనంతరం మారుమాట్లాడకుండా ఊరుకుంది. ఈ బాండ్ల నిధులతోనే రాజకీయపార్టీలన్నీ బతికేస్తున్నాయని, ఎన్నికల యుద్ధం చేస్తున్నాయని ఎవరికీ భ్రమలు లేవు. కానీ, అప్పటివరకూ సాగుతున్న ఓ బల్లకిందవ్యవహారాన్ని సంపూర్ణంగా మార్చకుండా, మరోరూపంలో దానినే అధికారికం చేసిన ఈ విధానాన్ని ఇప్పుడు కోర్టు కాదన్నది. తాను ఇచ్చినది ఎంతో, అందుకున్న పార్టీ ఏమిటో ఎవరికీ తెలియకూడదని దాతలు కోరుతున్నంత మాత్రాన అదే విధానంగా మారకూడదు. ఏ రాజకీయపార్టీకి ఎవరు దాతలో ప్రజలకు తెలిస్తే, ఎవరికి ఓటువేయవచ్చునో ప్రజలు నిర్ణయించుకోవచ్చు. ఏడు దశాబ్దాలుగా రాజకీయ విరాళాలకు సంబంధించి ఒక చక్కని, పారదర్శకమైన విధానాన్ని తయారుచేసుకోలేకపోయాం, దీనితో పాపప్రక్షాళన సాధ్యం అంటూ నాలుగుకీలకమైన చట్టసవరణలతో, ఏమాత్రం జవాబుదారీతనం లేని ఈ బాండ్ల విధానాన్ని ప్రభుత్వం తెచ్చింది. దేశీయ కంపెనీలకు శక్తికి మించి విరాళాలు ఇవ్వగలిగే అవకాశంతో పాటు, విదేశీ కంపెనీలు సైతం గోప్యంగా నిధులు ధారపోసేందుకు వీలుకల్పించింది.

# పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలి: జిల్లా కలెక్టర్ గౌతమ్






**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త):** మార్చి 3 నుండి 6 వ తేది వరకు 0–5 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటుచేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 4 నుండి 6 తేదీ వరకు ఇంటి ఇంటికీ వెళ్ళి ఆశావర్కర్లు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాలలో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలియో బూతులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. చిన్నారులకు పోలియో వ్యాధి సోకకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థులతో పోలియో మీద ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని మున్సిపల్ కమిషనర్ ల సహాయంతో పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మసీదు, దేవాలయాలలో, సినిమా థియేటర్లలో, రైల్వేస్టేషన్లలో, పోలియో చుక్కల గురించి అనౌన్స్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సరస్వతి, శిశు సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం




**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజిగిరి (గరుడ వార్త) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ... బిఎల్వో లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫార్మ్ లను పూర్తి చేయాలన్నారు. 18–19 ఏళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలన్నారు. ప్రతి రోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేట మండల నూతన తాసిల్దారుగా యాదగిరి రెడ్డి

### - సిబ్బంది ప్రజా ప్రతినిధులు నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికారు



శామీర్ పేట, (గరుడ వార్త) : శామీర్ పేట మండల నూతన తాసిల్దార్ గా యాదగిరిరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు, దీంతో ప్రజాప్రతినిధులు సిబ్బంది స్వాగతం పలికారు. సోమవారం శామీర్ పేట కి బదిలీపై వచ్చిన తాసిల్దార్ యాదగిరి రెడ్డి రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలంలో విధులు నిర్వహించిన యాదగిరి రెడ్డి బదిలీపై శామీర్ పేట కు విచ్చేశారు. నూతనంగా విచ్చేసిన తాసిల్దార్ ను సిబ్బందితోపాటు ప్రజా ప్రతినిధులు, అభినందనలు తెలియజేశారు.

## పవర్‌ఫుల్ పాస్‌పోర్టుల జాబితా.. ఒకస్థానం దిగజారిన భారత్




న్యూఢిల్లీ : ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టు జాబితాలో భారత్ గత ఏడాదితో పోలిస్తే ఒకస్థానం దిగజారి 85 వ ర్యాంకుకు పరిమితమైంది. టాప్‌లో ఫ్రాన్స్ ఉంది. హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ 2024పేరిట ఈ జాబితా విడుదలైంది. భారతీయ పాస్‌పోర్టుదారులను వీసా రహిత పర్యటనలకు అనుమతించే దేశాల్లో మరో రెండు కొత్తగా వచ్చి చేరినప్పటికీ, భారత్ ర్యాంకు కాస్త తగ్గడం గమనార్హం. ప్రస్తుతం భారతీయ పౌరులకు 60 దేశాలు వీసా లేకుండానే తమ దేశాల్లో పర్యటించడానికి అనుమతిస్తున్నాయి. ఇటీవల థాయ్‌ల్యాండ్, మలేసియా, ఇరాన్ దేశాలు భారత్‌కు ఈ పథకాన్ని వర్తింప జేశాయి. వీసా లేకుండా ఎన్ని దేశాలకు ప్రయాణించవచ్చున్న అంశం ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ జారీ చేస్తారన్న విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఫ్రాన్స్ మొదటి స్థానంలో నిలిచింది. ఫ్రాన్స్ పాస్‌పోర్టు ఉన్నవారు వీసా లేకుండా ఏకంగా 192 దేశాలకు వెళ్లవచ్చు. జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ వంటి దేశాలు కూడా ఈ జాబితాలో ముందు వరుసలో నిలిచాయి. మరోవైపు మన పొరుగుదేశం పాకిస్థాన్ 106 వ స్థానానికి పరిమితమైంది. భారత్‌తో దౌత్య వివాదంలో ఉన్న మాల్దీవులు మాత్రం ఏకంగా 58 వ స్థానంలో నిలిచింది. మాల్దీవుల పాస్‌పోర్టు ఉన్న వారు వీసా లేకుండా 96 దేశాలకు వెళ్లవచ్చు. గత 19 ఏళ్ల డాటా మొత్తాన్ని పరిశీలించి హెన్లీ పాస్‌పోర్టు ఇండెక్స్ తయారు చేస్తారు. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ అందుబాటులో ఉంచే సమాచారం ఈ సూచీ రూపకల్పనకు కీలకం. మొత్తం 199 దేశాల్లోని 227 ప్రయాణ గమ్యస్థానాల సమాచారం ఈ డాటాలో పొందుపరుస్తారు.

# మహిళలకు వడ్డీలేని రుణాలు




భద్రాద్రి కొత్తగూడెం : రాష్ట్రంలోని మహిళా సంఘాల గ్రూపులకు వడ్డీ లేని రుణాలు అందించి వాటి బలోపేతానికి చర్య లు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం భద్రాచలం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన కుటుంబాలకు మేలు జరిగే విధంగా విద్య, వైద్యం, ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో ఆదివాసి గిరిజనులకు, వారి పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధికి బాటలు వేసే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు చేట్టాలని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల సమస్య, ఎఎన్ఎంలు, అంబులెన్స్‌ల సమస్య ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ప్రస్తుతం రిమోట్ ఏరియా పిహెచ్‌సిలలో సరిపడే సిబ్బంది లేకపోతే స్థానికం గా ఉన్న నిరుద్యోగ గిరిజన యువతీ యువకులను కాంట్రాక్ట్ ప్రాతిపదికపై నియమించి వైద్య సేవలు అందేవిధంగా చూడాలని సూచించారు. 100 పడకల ఆసుపత్రి మొదలుకొని పిహెచ్‌సిలలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, 24 గంటలు పనిచేసే విధంగా సంబంధిత వైద్య అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పండ్ల తోటల పెంపకం కోసం ప్రతీ మండలంలో ఫ్రూట్ ప్లాంటేషన్ విరివిగా చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. గిరిజన రైతులకు అధిక శాతం నిధులు కేటాయించి ఆయిల్ పామ్ సాగుకు ఆర్థికపరమైన వెసులుబాటు కల్పిస్తామన్నారు. ఆ దిశగా గిరిజన రైతుల కోసం జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ అధికారి దృష్టి సారించాలని రైతుల భూ సమస్యలు పరిష్కరించి భూపంపిణీ చేసి వ్యవసాయం అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఇందిర జలప్రభ కార్యక్రమంలో వీరికి సబ్సిడీపై కరెంటు మోటార్లు, భూములను అభివృద్ధి చేశామని, తిరిగి ఈ పథకాన్ని పునఃప్రారంభించడానికి వాటికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేసి పంపించాలని సూచించారు. గిరిజన గ్రామాల్లోని రైతులకు పాస్‌బుక్‌ల విషయంలో చాలా సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యలు తీర్చడానికి ధరణి కమిటీని వేశామని, కమిటీ ద్వారా రిపోర్టు రాగానే భూ సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు. భద్రాచలంలో గోదావరి కరకట్టను పెంచడానికి కృషి చేస్తామని అన్నారు. గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు ఆటంకం కలిగించకూడదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు సభ్యురాలు కవిత, శాసనసభ్యులు రాందాస్‌నాయక్, పాయం వెంకటేశ్వర్లు, కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు ఎంఎల్‌సి తాతా మధు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఓఎస్‌డి డి. కృష్ణ భాస్కర్, జిల్లా ఎస్‌పి రోహిత్ రాజ్, భద్రాచలం ఎఎస్‌పి పరితోష్ పంకజ్ తదితరులు పాల్గొన్నారు.

## బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి



కోల్‌కతా : తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) నేతృత్వంలో జరిగిన అత్యాచారాలకు నిరసనల సమయంలో సందేశ్‌ఖలిలో అసంఖ్యాక మహిళల నోళ్లను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నొక్కుతోందని జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సిడబ్లు) ఛైర్‌పర్సన్ రేఖా శర్మ సోమవారం ఆరోపించారు. బెంగాల్‌లో రాష్ట్రపతి విధించాలని రేఖా శర్మ కోరారు. రేఖా శర్మ నేతృత్వంలో కమిషన్ ప్రతినిధివర్గం సోమవారం కల్లోలిత సందేశ్‌ఖలిని సందర్శించింది. చాలా మంది మహిళలు ముందుకు వచ్చి, తమ మనోభావాలను తెలియజేయడానికి వారిలో దృఢవిశ్వాసాన్ని పాదుకొల్పడమే లక్ష్యంగా తాను ఆ ప్రాంతాన్ని సందర్శించానని చెప్పారు. 'నిజాలు బయటకు రాకుండా చూసేందుకే మహిళల వాణి అణచివేతకు' మమతా బెనర్జీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఎన్‌సిడబ్లు ఛైర్‌పర్సన్ ఆరోపించారు. 'ఆ ప్రాంతంలో మహిళలతో మాట్లాడిన తరువాత సందేశ్‌ఖలిలో పరిస్థితి భయంకరంగా ఉందని గ్రహించాను. పలువురు మహిళలు తమ ఇక్కట్లు తెలియజేశారు. అక్కడి టిఎంసి పార్టీ కార్యాలయంలో తనపై అత్యాచారం జరిగిందని ఒక మహిళ వెల్లడించింది. బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని మేము కోరుతున్నాం. మా నివేదికలో కూడా అదే విషయం పొందుపరుస్తాం' అని రేఖా శర్మ ఫోన్‌లో పిటిఐ విలేకరితో చెప్పారు. బిజెపి ప్రభావంతో ఎన్‌సిడబ్లు వ్యవహరిస్తోందన్న టిఎంసి ఆరోపణలపై స్పందన కోరినప్పుడు వ్యాఖ్యానించేందుకు రేఖా శర్మ నిరాకరించారు.

# 'మద్దతు ధర' : మోదీపై కాంగ్రెస్ అస్త్రం...!





మోదీ అజేయుడు అనే భావన అందరిలోనూ బలపడిపోతోంది. రాబోయే సార్వత్రక ఎన్నికలలో ఆయన నేతృత్వంలోని బీజేపీ మరోమారు ఘనవిజయం సాధించనున్నదనే అభిప్రాయం దేశవ్యాప్తంగా వ్యక్తమవుతోంది. అయితే మోదీ అజేయశక్తిని గట్టిగా ప్రశ్నించగలిగే, సమర్థంగా ఎదర్కోగలిగే అంశం ఒకటి ఎట్టకేలకు రంగంలోకి ప్రవేశించింది. మోదీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రయోగించిన అస్త్రమది వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర. అవును ఉత్తరాది రైతులను మళ్ళీ మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా ఆందోళనకు పురిగొల్పిన అంశమది. కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలచింది. మోదీనా లేక కనీస మద్దతు ధరా? 2014 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు, ఆ మాటకొస్తే మన రిపబ్లిక్ భవిష్యత్తు ఈ ఒక్క ప్రశ్నపైనే ఆధారపడి ఉన్నది. తాము అధికారంలోకి వస్తే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇది సరైన నిర్ణయం, సందేహం లేదు. అయితే అది మరింత ప్రభావవంతమయ్యేందుకు మరింత ముందుకు వెళ్లవలసి ఉన్నది. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర అంబికాపూర్ (ఛత్తీస్‌గఢ్‌లోని ఒక చిన్నపట్టణం)కు చేరిన సందర్భంగా అక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో కాంగ్రెస్ నిర్ణయాన్ని ప్రపకటించారు. స్వామినాథన్ కమిషన్ సూత్రం ప్రకారం వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించే కనీస మద్దతు ధర (ఎమ్ఎస్‌పి)కి చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఆ సభలో ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రప్రథమంగా చేసిన కీలక ప్రకటన ఇది. ఈ ప్రకటనకు కీలక ప్రాధాన్యమున్నదనే వాస్తవాన్ని ఏ రాజకీయ పరిశీలకుడూ నిరాకరించలేడు. కనీస మద్దతు ధర విషయమై తాను అధికారంలో ఉన్నప్పుడూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనుసరించిన వైఖరికి కాంగ్రెస్ తాజా నిర్ణయం భిన్నమైనది. నిజానికి కనీస మద్దతు ధర విషయమై కాంగ్రెస్ ప్రస్తుత విధానాన్ని 2022లో రాయపూర్ ప్లీనరీ తీర్మానం సూచనప్రాయంగా వ్యక్తం చేసింది. అయితే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని చాలా కాలంగా రైతులు చేస్తున్న డిమాండ్‌ను నెరవేర్చడానికి కాంగ్రెస్ తిరుగులేని రీతిలో నిబద్ధమవడం ఇదే మొదటిసారి. అంతేకాదు, రైతుల ప్రాథమిక డిమాండ్ అయిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలోని మూడు కీలక అంశాలకు ఒక ప్రధాన జాతీయ రాజకీయ పక్షం కట్టుబడడం ఇదే మొదటిసారి. కనుక కాంగ్రెస్ ప్రకటన రైతాంగ ఉద్యమ చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా చెప్పవచ్చు. రైతుల డిమాండ్‌లోని మూడు కీలక అంశాలు ఏమిటో వివరంగా చూద్దాం. (1) కనీస మద్దతు ధరను నిర్ణయించేందుకు ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతిని 'స్వామినాథన్ సూత్రం'కు అనుకూలంగా మార్చాలి. దీని ప్రకారం పంట సాగుకు అయిన సమగ్ర ఖర్చుల మొత్తానికి యాభై శాతాన్ని అదనంగా కలిపి ఎమ్ఎస్‌పిని నిర్ణయించాలిబీ (2) దీన్ని అధికారంలో ఉన్న ప్రభుత్వాల, వాటి అధికారుల ఇష్టాయిష్టాలకు వదిలివేయకుండా, ఆ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి తీరాలిబీ (3) కనీస మద్దతు ధరపై ఈ హక్కును రైతులు అందరికీ సమకూర్చాలి. కేవలం ఎమ్ఎస్‌పిని ప్రకటిస్తున్న 23 పంటలను సాగు చేస్తు రైతులకు మాత్రమే ఆ హక్కును పరిమితం చేయకూడదు. రైతుల డిమాండ్‌ను నెరవేర్చేందుకు కాంగ్రెస్ తన నిబద్ధతను ప్రకటించేందుకు ఇంతకంటే సరైన సమయం, సందర్భం ఉండబోవు. రెండు సంవత్సరాలు మౌనంగా ఉన్న తరువాత రైతులు మళ్లీ ఆందోళనకు పూనుకున్నారు. ప్రధాన రైతు సంఘాలు రెండూ ఆందోళనకు పిలుపునిచ్చాయి. ఉద్యమ కార్యాచరణ విషయమై వివిధ రైతు సంఘాల మధ్య ఏకాభిప్రాయం లేనప్పటికీ కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే అంశం వాటి డిమాండ్లలో తొలిస్థానంలో ఉన్నది. కాంగ్రెస్ తనకు తాను ఈ శక్తిమంతమైన ఉద్యమానికి మద్దతునిచ్చింది. కాంగ్రెస్ మద్దతు 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలను నిర్ణయాత్మకంగా ప్రభావితం చేయగలుగుతుందా? మోదీ ప్రభావశీలత, అయోధ్యలో రామ మందిర నిర్మాణ మనంతరం దేశవ్యాప్తంగా ఆయనకు పెరిగిన ప్రజాదరణను కనీస మద్దతు ధర అంశం సమర్థంగా ఎదుర్కోగలదా? పూర్తిగా ఎదుర్కోలేదు. అయితే కొన్ని సంవత్సరాల క్రితం ఒక రాజకీయ కార్యకర్త నాకు ఇలా వివరించాడు: 'చునావి ముద్ద అప్నే ఆప్ బంతా నహీ హై, బనాయ జాతా హై' (ఎన్నికలను ప్రభావితం చేసే అంశం దానికది సొంతంగా ఉద్భవించదు, దాన్ని సృష్టించాలి). ఒక సమస్యను ప్రభావశీల ఎన్నికల అంశంగా మార్చేందుకు కనీసం ఆరు షరతులను నెరవేర్చవలసి ఉన్నది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తానన్న కాంగ్రెస్ ప్రకటన నాలుగు షరతులను నెరవేర్చింది. మిగతా రెండు షరతులను నెరవేర్చే విషయమై ఆ పార్టీ కృషి చేయవలసి వున్నది. రైతుల సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనవలసి ఉన్నది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడమనేది అందుకొక పరిష్కారం కాగలదు. ఇందుకు ఎన్నికైన ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉన్నది. ఈ లక్ష్య సాధనకు రైతులను సమీకరించవలసి ఉన్నది. సమస్యేమిటంటే రైతులలో అత్యధికులు ఇప్పటికీ కనీస మద్దతు ధర గురించి విననే లేదు! మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతులు నిర్వహించిన చరిత్రాత్మక ఆందోళన కనీస మద్దతు ధరను సాధించలేదు. అయితే కనీస మద్దతు ధర అంశాన్ని ప్రతి రైతు కుటుంబానికి సుపరిచితం చేసింది. కేవలం పెద్ద రైతులకు మాత్రమే కాకుండా వ్యవసాయ కుటుంబాలు అన్నిటికీ కనీస మద్దతు ధర గురించి ఆ ఆందోళన తెలియబరిచింది. రైతులకు మాత్రమే కాకుండా ఇతర సామాజిక వర్గాలకు కూడ ఆ సమస్యను ఎరుకపరిచింది. ఎమ్ఎస్‌పిని పొందడమనేది ప్రతి రైతు హక్కు అనేది రైతు ఉద్యమాల కార్యకర్తలకు బాగా తెలుసు. ఆరెస్సెస్‌కు అనుబంధంగా ఉన్న కిసాన్ సంఘ్ నేతలతో సహా రైతు నాయకులు అందరి ఆలోచనలు మూడు పదాల చుట్టూ తిరుగుతున్నాయి. అవి: ఎమ్ ఎస్‌పి, స్వామినాథన్, చట్టబద్ధత. కాంగ్రెస్ ప్రకటనకు ఈ మూడు మాటలే ప్రాతిపదిక. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌ను మోదీ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఎమ్ఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌కు ఆయన విశేష ప్రాచుర్యం కల్పించారు. రైతు ఉద్యమం ఈ విషయాన్ని విస్మరించబోదు. రైతుల చరిత్రాత్మక ఆందోళన ముగిసి రెండేళు గడిచినప్పటికీ కనీస మద్దతు ధర విషయమై మోదీ ప్రభుత్వం సానుకూల నిర్ణయాన్ని తీసుకోలేదు. ఎన్ఎస్‌పికి చట్టబద్ధత కల్పించే విషయమై కాంగ్రెస్ హామీ సరైన రాజకీయ సమయంలో ఇచ్చింది. సార్వత్రక ఎన్నికలకు ఇంకా రెండు నెలల వ్యవధి మాత్రమే. ప్రభుత్వం ఈ విషయమై తన వైఖరిని మార్చుకునేందుకు సమయం మించిపోయింది. ఎన్నికల ప్రచార ఘట్టంలో ఈ ఓటర్లు ఈ అంశాన్ని తప్పకుండ గుర్తుంచుకుంటారు. కాంగ్రెస్ హామీని వారు విస్మరించబోరు. మీడియా సైతం రైతుల సమస్యలకు ప్రాధాన్యమివ్వడం అనివార్యమయింది. 'కనీసమద్దతు ధర' అంశం మళ్లీ పతాక శీర్షికల్లో ఉన్నది. కాంగ్రెస్ ప్రకటన రైతు ఉద్యమ కార్యకర్తలకు కూడా ఇంకా చేరలేదు. ఇక సామాన్య రైతుల గురించి చెప్పేదేముంది? ఢిల్లీ చలో సందర్భంగా పోలీసులతో రైతుల ఘర్షణకు ప్రధాన స్రవంతి మీడియా ప్రాధాన్యమిస్తోంది. అయితే కాంగ్రెస్ ప్రకటన గురించి ప్రస్తావించడం లేదు. మీడియా అలక్ష్యాన్ని అధిగమించి తన హామీ గురించి ప్రతి రైతుకూ తెలియజేసేందుకు కాంగ్రెస్ మరింత కృషి చేయవలసిన అవసరమున్నది. సరే, మోదీ ప్రభుత్వం తనకు అనుకూలంగా ఉన్న 'ఆర్థిక వేత్తల'ను కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అంశానికి వ్యతిరేకంగా తప్పక మోహరిస్తుంది. ఎమ్ఎస్‌పికి చట్టబద్ధత కల్పించడం సాధ్యం కాదని మోదీ సర్కార్ ఇప్పటికే ప్రచారం చేస్తోంది. దానివల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుందని పదేపదే చెప్పుతోంది. ఇది పచ్చి అబద్ధం. నేను, కిరణ్ విస్సా గతంలోనే ప్రభుత్వ వాదనను ఖండించాం, ఎమ్ఎస్‌పి గ్యారంటీని ఎలా అమలుపరచవచ్చో కవిత కురుగంటి సవివరంగా రాశారు. కనీస మద్దతు ధరను కల్పించి తీరాలి. దీనివల్ల వ్యవవసాయ ఉత్పత్తులు అన్నిటిని ప్రభుత్వం సేకరించవలసిన అవసరం లేదు. కనీస మద్దతు ధరను చట్టబద్ధంగా కల్పించేందుకు పెద్ద మొత్తాన్ని వినియోగించవలసి ఉన్న మాట నిజమే.

## టెంపుల్ టూరిజానికి ప్రాధాన్యతనిస్తాం : మంత్రి జూపల్లి



అలంపూర్: ఐదో శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని ఆధ్యాత్మిక విలువలు పెంపొందిస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జోగులాంబ అమ్మవారిని మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి జూపల్లికి అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. మంత్రికి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ... జోగులాంబ ఆలయంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాచీన ఆలయాల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, టెంపుల్ టూరిజానికి ప్రాధన్యతనిస్తామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీంలో భాగంగా చేపట్టిన పనులు ఇంకా కొన్ని పెండింగ్ లో ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తుల సౌకర్యాల నిమిత్తం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, వంశీకృష్ణ, రాజేష్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మేడారం వెళ్లేవారికి గుడ్‌న్యూస్.. భక్తులకు హెలీకాప్టర్ సేవలు..!



తెలంగాణ కుంభమేళా, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం జాతర మరో రెండు రోజుల్లో మొదలవనున్నది. ఈ నెల 21 నుంచి 24 వరకు మహా జాతర జరగనుంది. ఈ మేరకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. జాతరకు ప్రత్యేక బస్సులతో పాటు ట్రైన్లు కూడా ఏర్పాటు చేశారు. ప్రైవేటు వాహనాల్లోనూ చాలా మంది భక్తులు మేడారం వెళ్తున్నారు. అయితే, అన్ని దారులు మేడారం వైపే వెళ్తుండడంతో అకడ విపరీతంగా ట్రాఫిక్ రద్దీ ఉంది. బస్సులు, ట్రైన్లు కూడా ఇప్పటి నుంచే కికిరిసిపోతున్నాయి.

ఈ నేపథ్యంలో మేడారం వెళ్లాలనుకునే భక్తులు ఎలాంటి ప్రయాసలు లేకుండా ఈజీగా అమ్మవార్లను దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నది. హైదరాబాద్, హనుమకొండ నుంచి హెలికాప్టర్‌లో వెళ్లి మేడారం సమ్మక సారలమ్మలను దర్శించుకునే వీలు కల్పిస్తున్నది. ఈ మేరకు హెలిటాక్సీ సంస్థ.. తెలంగాణ ప్రభుత్వం, బెంగళూరుకు చెందిన తుంబీ ఏవియేషన్ హెలీకాప్టర్ అందించేందుకు సిద్ధమైంది. ఈ నెల 21 నుంచి 25 వరకు హెలికాప్టర్ సేవలు అందించనున్నది. అక్కడ ఏడు నిమిషాల పాటు ఆకాశం నుంచి జాతరను వీక్షేందుకు జాయ్ కూడా హెలిటాక్సీ ఏర్పాటు చేసింది.

హనుమకొండ– మేడారం–హన్మకొండ షటిల్ ఒక్కొక్కరికి రూ. 28,999 టికెట్ నిర్ణయించారు. ఈ ప్రయాణంలో భక్తులు హనుమకొండ నుంచి బయలుదేరి మేడారంలో హెలికాప్టర్ దిగొచ్చు. అక్కడ వీఐపీ దర్శనం అనంతరం తిరిగి హనుమకొండలో దింపుతారు. 20–30 నిమిషాల్లో హనుమకొండ నుంచి మేడారానికి తీసుకెళ్లే విధంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే మేడారంలో ఏరియల్ (జాయ్ కింద 7నిమిషాలపాటు గాలిలో తిప్పేందుకు ఒక్కొక్కరు రూ. 4,300 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రాజధాని హైదరాబాద్ మేడారానికి కూడా ప్యాకేజీని ప్రకటించారు. ఆరు సీట్ల సామర్థ్యం కలిగిన చాపర్‌లో ఒక్కరికి రూ. 95,833గా టికెట్ ధరను నిర్ణయించారు. బేగంపేట ఎయిర్ నుంచి హెలీకాప్టర్‌ను నడిపించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాలకు 7483432752, 9400399999 నంబర్లలో సంప్రదించవచ్చునని సంస్థ తెలిపింది.

## మెరుగైన ప్రియాంక గాంధీ ఆరోగ్యం : ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్

డీహైడ్రేషన్, కడుపులో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ చికిత్స పొందిన కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ సోమవారం ఢిల్లీలోని సర్ గంగారాం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. అనారోగ్య సమస్యతో బాధపడుతుండటంతో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ యూపీలో చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రియాంక పాల్గొనలేకపోయారు. తాను యూపీలో రాహుల్ యాత్రలో పాల్గొనాలని అనుకున్నా అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాల్సి వచ్చిందని తన ఆరోగ్యం మెరుగుపడిన వెంటనే జోడో న్యాయ్ యాత్రలో పాల్గొంటానని ప్రియాంక గాంధీ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## హస్తం గూటికి సునీతా రెడ్డి...!

### – సునీతారెడ్డితో పాటు ఆమె కుమారుడు రినీషరెడ్డి



**రంగారెడ్డి :** లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ సీట్లే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ పావులు కదుపుతోంది. కీలకమైన చేవెళ్ల స్థానం నుంచి బల మైన అభ్యర్థిని దింపాలని కసరత్తు చేస్తోంది. అయితే అందుకు తగ్గట్టే మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి ఫ్యామిలికీ టికెట్ కేటాయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పట్నం మహేందర్‌రెడ్డి, ఆయన సతీమణి వికారాబాద్ జడ్పీచైర్మన్ సునీతారెడ్డి ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఇందులో భాగంగా వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు తన కుమారుడు పట్నం రినీష్ రెడ్డి, పలువురు పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. గురువారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు సునీతారెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం పున:నిర్మాణం కోసం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సునీతారెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో చెప్పారు. పట్నం కుటుంబం అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు కాంగ్రెసలో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. సునీతారెడ్డి, రినీషరెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి తమ అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు చెబుతున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తమ నివాసానికి తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. తమ ఇంటినుంచి గాంధీభవన్ వరకు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సునీతారెడ్డి ప్రకటించారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరని అంటారు. వికారాబాద్ జిల్లా రాజకీయాల్లో నిప్పు, ఉప్పుగా ఉన్న రేవంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి కుటుంబాలు ఇపుడు ఏకం కావడం విశేషం. 2018 ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధిష్టానం అప్పటి మంత్రి పట్నం మహేందర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. అప్పుడు ఆయన తన సోదరుడు పట్నం నరేందర్‌రెడ్డిని కొడంగల్ నుంచి రంగంలోకి దింపి.. తన అనుభవాన్ని, అధికారాన్ని ఉపయోగించి రేవంత్‌రెడ్డిని సొంత నియోజకవర్గంలో తొలిసారి ఓటమి పాలు చేశారు. ఆ తర్వాత రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా గెలవడం, పీసీసీ అధ్యక్షుడి పదవి పొందడంతో పాటు ఒంటి చేత్తో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెసను అధికారంలోకి తీసుకు రావడం జరిగింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్‌లో తిరిగి రేవంత్‌రెడ్డితో తలపడిన మహేందర్‌రెడ్డి సోదరుడు నరేందర్‌రెడ్డి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు అదే రేవంత్‌రెడ్డి సమక్షంలో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులు కాంగ్రెసలో చేరనుండటం విశేషం. వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చేవెళ్ల ఎంపీ టికెట్ ఆశిస్తున్నారు.

## అవిశ్వాస తీర్మానం వీగిపోనుందా!

### – ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం – ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



**ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి (కాంగ్రెస్)పై పెట్టిన అవిశ్వాసం వీగిపోనుందా..! ముందుగా అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా సంతకాలు చేసిన కొందరు సభ్యులు ఆ తర్వాత మనసు మార్చుకున్నారా.. వారిప్పుడు చైర్‌పర్సన్‌కు మద్దతు తెలిపేందుకు నిర్ణయించుకున్నారా.. అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి (కాంగ్రెస్)పై పెట్టిన అవిశ్వాసం వీగిపోనుందా..! ముందుగా అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా సంతకాలు చేసిన కొందరు సభ్యులు ఆ తర్వాత మనసు మార్చుకున్నారా.. వారిప్పుడు చైర్‌పర్సన్‌కు మద్దతు తెలిపేందుకు నిర్ణయించుకున్నారా.. అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి (కాంగ్రెస్)పై కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చారు. దీనిపై శుక్రవారం (నేడు) ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించేందుకు ఇబ్రహీంపట్నం ఆర్డీవో, ప్రిసైడింగ్ అధికారి కె.అనంతరెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానంపై సమావేశం జరుగ నుంది. అయితే, అవిశ్వాస తీర్మానానికి తగినంత సంఖ్యాబలం లేని కారణంగా ఈ అవిశ్వాసం వీగిపోయే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# కొత్త కేబినెట్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసంతృప్తి...!





రాంచీ: చంపారు సోరెన్ ప్రభుత్వంలోని కొత్త కేబినెట్‌పై కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసంతృప్తిగా ఉన్నారు. తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే దీపికా పాండే సింగ్ మీడియాతో మాట్లాడుతూ.. 'కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి.. మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరిస్తున్నట్లయితే కొత్త వారికి అవకాశం ఇవ్వాలనేది మా డిమాండ్.' అని అన్నారు. ఇక కేబినెట్ విస్తరణలో తమ ఎమ్మెల్యేలకు చోటు దక్కకపోవడంపై మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే అనూప్ సింగ్ మాట్లాడుతూ.. 'మేము మొత్తం 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నాము. మేము అనుకుంటున్నది మా పిసిసి అధ్యక్షుడికి లేఖ ద్వారా పంచుకున్నాము. అయినప్పటికీ మా డిమాండ్ అలానే ఉంది' అని ఆయన అన్నారు. ఇక చంపారు సోరెన్ మంత్రుల ప్రమాణస్వీకారోత్సవం అనంతరం జార?ండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు చెప్పిన అంశంపై పార్టీలో చర్చిస్తామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. కొత్త మంత్రివర్గంలో షెడ్యూల్డ్ కులానికి చెందిన సభ్యుడిని చేర్చుకోకపోవడంపై బిజెపి ఎంపి నిషికాంత్ దూబే చంపారు సోరెన్ ప్రభుత్వాన్ని నిందించారు.

# రష్యా వద్ద ఉపగ్రహ విధ్వంసక ఆయుధం..!



**వాషింగ్టన్ :** అంతరిక్షంలో ఉపగ్రహ విధ్వంసక ఆయుధాన్ని రష్యా అభివృద్ధి చేస్తున్నట్లు తమకు సమాచారం ఉందని అమెరికా ప్రకటించింది. ఇది తీవ్ర ఆందోళనకర అంశమని పేర్కొంది. ఆ ఆయుధాన్ని రష్యా ఇంకా మోహరించలేదని, ప్రస్తుతానికైతే ఎలాంటి ముప్పులేదని తెలిపింది. అమెరికా ఆరోపణలను రష్యా తోసిపుచ్చింది. ఉక్రెయిన్‌కు సాయంపై అమెరికా కాంగ్రెస్ మద్దతు పొందేందుకు బైడెన్ సర్కారు ఈ కొత్త ఎత్తు వేసినట్లు ఆరోపించింది. రష్యా రహస్యంగా ఓ కీలక ఆయుధాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు సమాచారం అమెరికా నిఘా విభాగం వద్ద ఉందని ఇటీవల వార్తలు వచ్చాయి. దీనిపై నిజాలను బయటపెట్టాలని అధ్యక్షుడు బైడెన్ యంత్రాంగాన్ని ప్రతినిధుల సభ ఇంటెలిజెన్స్ కమిటీ ఛైర్మన్ మైక్ టర్నర్ ఇటీవల డిమాండ్ చేశారు. దాని పర్యవసానాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. ఈ నేపథ్యంలో ఆ వార్తల్ని ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు శ్వేతసౌధం తాజాగా ధ్రువీకరించింది. ఉపగ్రహ విధ్వంసక క్షిపణి సామర్థ్యాన్ని రష్యా పొందిందని నిఘా వర్గాల వద్ద సమాచారం ఉందని శ్వేతసౌధం జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. దీనిపై అమెరికా అధికారులు విశ్లేషిస్తున్నారని, మిత్రదేశాలతో సంప్రదింపులు జరిపినట్లు తెలిపారు. తక్షణమే దీనివల్ల ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికీ భూ కక్ష్యలోని ఉపగ్రహాలు, వ్యోమగాములకు ముప్పు పొంచి ఉందన్నారు. అంతరిక్షం నుంచి భూమిపై దాడి చేసే సామర్థ్యం ఆ ఆయుధానికి ఉందని మాత్రం చెప్పలేమని కిర్బీ పేర్కొన్నారు. దీని తయారీని కొన్ని నెలల క్రితమే రష్యా ప్రారంభించిందన్నారు. ఏళ్లుగా దీనిపై పని జరుగుతోందంటూ వస్తున్న వార్తల్ని ఆయన కొట్టిపారేశారు. ఆ ఆయుధ సమాచారాన్ని అధ్యక్షుడు బైడెన్‌కు తెలియజేశామని చెప్పారు. ఆ వివరాలను మిత్రదేశాలతో పంచుకోవాలని, నేరుగా రష్యాతోనూ చర్చించాలని ఆయన ఆదేశించినటు వివరించారు.

# లింగ వేతన వ్యత్యాసం తగ్గింది



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వ హయాంలో వామపక్షాల ఒత్తిడితో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పట్ల మోడీ సర్కారు నిర్లక్ష్యం వహిస్తున్నది. బడ్జెట్‌లో కోతలు, అమలులో ఆంక్షల పేరుతో పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలకు పూనుకుంటున్నది. ప్రతి బడ్జెట్‌లోనూ, అనేక సందర్భాల్లోనూ ఈ విషయం స్పష్టమవు తున్నది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) మాత్రం ఈ పథకం తీరును అభినందించింది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో లింగ వేతన వ్యత్యాసం తగ్గటానికి దారి తీసిందని పేర్కొన్నది. కనీస వేతన నియంత్రణలకు అనుగుణంగా పెరిగిందని వివరించింది. ఈ విషయాన్ని తన తాజా వర్కింగ్ పేపర్‌లో పేర్కొన్నది. ఐఎల్ఓ వర్కింగ్ పేపర్ ప్రకారం.. ఈ పథకం కారణంగా అధికారిక వేతన కార్మికులు, సాధారణ కార్మికుల మధ్య గ్రామీణ వేతనాల్లో వ్యత్యాసం తగ్గింది. ఈ సానుకూల ధోరణుల్లో ఉపాధిహామీ ముఖ్యమైన పాత్రను పోషించింది. క్షేత్రస్థాయిలో పథకం అమలు ఆధారంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఫలితాలు మారుతాయి. ఇటీవలి సంవత్సరాల్లో గ్రామీణ భారత వేతనాల కొనుగోలు శక్తి ప్రతికూల పోకడలను సూచిస్తున్నది.


# జర్నలిస్టుకు భద్రత కరువు....




**న్యూఢిల్లీ :** ప్రపంచలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా కచ్చితమైన, వాస్తవ సమాచారాన్ని అందించే కలం యోధులకు రక్షణ కరువైంది. అలాంటి జర్నలిస్టుల ప్రాణాలు గాలిలో దీపంలా మారుతున్నాయి. జర్నలిస్టుల మరణాలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. గతేడాది 99 మంది జర్నలిస్టులు చనిపోయారు. వీరిలో 77 మంది గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని రిపోర్ట్ చేస్తున్న సమయంలోనే ప్రాణాలు కోల్పోయారు. గ్లోబల్ మీడియా వాచ్‌డాగ్ 'కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సిపిజె) ఈ సమాచారాన్ని తన వార్షిక నివేదికలో వెల్లడించింది. ఈ సమాచారం ప్రకారం.. దశాబ్ద కాలంలో 2023 అనేది జర్నలిస్టులకు ఘోరమైన సంవత్సరం. ఈ ఏడాదిలో 99 మంది జర్నలిస్టులు చనిపోయారు. ఇందులో 77 మంది గాజాపై ఇజ్రాయెల్ నరమేధాన్ని రిపోర్టింగ్ చేస్తున్న సమయంలోనే ప్రాణాలు కోల్పోవటం గమనార్హం. ఇజ్రాయెల్ – గాజా యుద్ధం మొదటి మూడు నెలల్లోనే అనేక మంది జర్నలిస్టులు చనిపోయారు. ఇది ఒక దేశంలో ఒక ఏడాదిలో నమోదయ్యే సంఖ్య కంటే అధికం కావటం గమనార్హం. ఈ 77 మందిలో 72 మంది వారు పాలస్తీనాకు చెందిన వారు కాగా, ముగ్గురు లెబనాన్‌కు చెందినవారు, ఇద్దరు మాత్రమే ఇజ్రాయెల్ దేశానికి చెందినవారు. గురువారం నాటికి ఇజ్రాయెల్–గాజా యుద్ధంలో మరణించిన జర్నలిస్టుల సంఖ్య 88కు పెరిగిందని సిపిఎ ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ మరణాలపై దర్యాప్తు పూర్తయిన తర్వాత మాత్రమే డేటా బేస్‌లోకి వాటిని చేర్చుతామని సంస్థ స్పష్టం చేసింది.

# 'నావల్నీ మృతికి పుతినే బాధ్యుడు':

## తీవ్రంగా స్పందించిన బైడెన్



**వాషింగ్టన్ :** రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యర్థి, ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మృతిపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. ఆయన మరణం తనను ఆశ్చర్యపర్చలేదు కానీ.. ఆ వార్త విన్న తర్వాత తీవ్ర ఆగ్రహానికి గురయ్యానని అన్నారు. "పుతిన్ ప్రభుత్వ విధానాల్లోని లోపాలు, హింస, అవినీతికి వ్యతిరేకంగా నావల్నీ ధైర్యంగా గళం వినిపించారు. ఆయన మృతికి పుతినే బాధ్యుడు" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నామని వైట్‌హౌస్ ప్రతినిధులు తెలిపారు.

ఆర్కిటిక్ సర్కిల్‌కు ఉత్తరాన ఉన్న రష్యన్ పీనల్ కాలనీలో నావల్నీ మృతి చెందారు. రెండు నెలల క్రితమే జైలు అధికారులు ఆయన్ను అక్కడకు తరలించడం గమనార్హం. ఇదిలా ఉంటే.. నావల్నీ మరణం పుతిన్‌కు వినాశనకరమైన పరిణామాలను కలిగిస్తుందని కొన్నేళ్ల క్రితమే అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు. 2021లో జెనీవాలో జరిగిన బైడెన్–పుతిన్ భేటీ తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అటు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా దీనిపై స్పందించారు. "ఇది తీవ్ర విషాదకర ఘటన.

# ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్ష



**దోహా :** భవిష్యత్ రంగాల్లో పరస్పరం సహకరించుకోవడానికి ఎదురుచూస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ కతార్ అమీర్‌తో భేటీ సందర్భంగా పేర్కొన్నారు. కతార్ పాలకుడు షేక్ తమిమ్ బిన్ హమద్‌తో సమావేశమై పూర్తి స్థాయిలో ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించామని చెప్పారు. వివిధ రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకునేందుకు గల మార్గాలను చర్చించినట్లు చెప్పారు. మన భూగోళానికి ప్రయోజనాలు కలిగించగల భవిష్యత్ రంగాల్లో కూడా సహకారం కోసం చూస్తున్నట్లు తెలిపారు.

# దళిత బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ...!

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిధిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు. మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగయ్యకు, 1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు. 1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు నైజాం రాజ్యంలోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితుల్కెన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు. 1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభమయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో ఆర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు.

# కాకరకాయ తినకుంటే ఈ జబ్బులు రావడం పక్కా....?



కూరగాయలు ఖచ్చితంగా మన ఆహారంలో భాగం చేసుకొని తినాలి. అందులో ముఖ్యంగా కాకరకాయని ఖచ్చితంగా అందరు తినాలి. కానీ ఇది చేదుగా ఉంటుంది అని చాలా మంది దీనిని తినరు. కానీ ఇది ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కాకరకాయ గింజలు తినడం వల్ల జలుబు, కఫం, ముక్కు దిబ్బడ, వంటి సమస్యలు నుంచి కాపాడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కాకరకాయ తీసుకోవడం వల్ల కడుపులోని పురుగులు కూడా తొలుగుతాయి. దీని వల్ల ఎలాంటి కడుపు సంబంధిత సమస్యల బారిన పడాల్సిన అవసరం ఉండదు. కాబట్టి కాకరకాయను మీ ఆహారంలో భాగంగా చేసుకోవడం చాలా అవసరం. మీరు కూడా ప్రతిరోజు కాకరకాయ కూర, జ్యూస్ ఇతర పదార్థాలు తినడం వల్ల అనారోగ్యసమస్యల బారిన పడకుండా ఉంటారు. కాకరకాయ డయాబెటిస్ వాళ్ళకి ఎంతో మేలు చేస్తుంది. దీని తీసుకోవడం వల్ల శరీరం ఎంతో ఆరోగ్యంగా ఉంటుంది. ఉదయం కాకరకాయ జ్యూస్ తీసుకోవడం చాలా మంచిది. కాకరకాయ నచ్చని వాళ్ళు కాకరకాయతో తయారు చేసే చిరుతిండిని తీసుకోవచ్చు. దీని వల్ల ఎటువంటి అనారోగ్యసమస్యలు కలగవు. రక్తంలోని షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్ చేయడంలో కూడా ఉపయోగపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యతో బాధపడుతున్నవారు ఈ కాకరకాయను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. . బరువు తగ్గాలనుకునే వారికి ఇది బెస్ట్ ఫుడ్ కాకరకాయ అని చెప్పవచ్చు. ఇంకా అంతేకాకుండా రోగ నిరోధక శక్తి పెరిగి చాలా ఆరోగ్యంగా ఉంటారు. కాకరకాయ గింజలు శరీరానికి ఎంతో ఉపయోగపడుతాయి.

# ఈజీగా బరువు తగ్గాలనుకుంటున్నారా...

వంటింట్లో దొరికే మసాలా దినుసుల్లో యాలకులు కూడా ఒకటి. ఈ యాలకుల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికి తెలిసిందే. అలా చేస్తే శరీరానికి ఎలాంటి మెడిసిన్ తో పని ఉండదు. ఇది మానవ శరీరంలోని అవయవాలను శుద్ధి చేసి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇలా తీసుకోవడం వల్ల మలబద్ధకం వారికి ఆ సమస్య నుండి విముక్తి కలుగుతుంది. అంతేకాకుండా తిన్న ఆహారం కూడా బాగా జీర్ణం అవుతుంది. అలాగే నిద్రలో గురక శబ్దం చేసేవారు కూడా ప్రతిరోజు రాత్రి ఒక యాలికైన తిని వేడి నీళ్ల తాగడం వల్ల మెడిసిన్ లా పనిచేస్తుంది. అలాగే నిదానంగా నిద్రలో గురక తగ్గుతుంది. చాలామంది రాత్రి నిద్ర పట్టక ఇబ్బంది పడుతుంటారు. వారు ఈ చిట్కాలు వాడు చూడండి. మీ సమస్య వెంటనే మాయమవుతుంది. ఈ మధ్యకాలంలో బరువు తగ్గించుకోవడానికి అందరూ రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటివారు ప్రతిరోజు ఒక యాలకుల తిని గోరువెచ్చని నీటిని తాగితే అధిక బరువును ఎంతో ఈజీగా తగ్గించుకోవచ్చు. శరీరంలో ఈ ఆలుకా హీట్ తత్వాన్ని కలిగించి అధిక కొవ్వుని కరిగిస్తుంది. అంతేకాదు రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ప్రతిరోజు ఇది తీసుకోవడం వల్ల ఎముకలను బలంగా మార్చుతుంది. ఇది చర్మాన్ని ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ఆరోగ్యంగా కాపాడుతుంది. జుట్టు




రాలడాన్ని తగ్గించి ఆరోగ్యంగా ఒత్తుగా పెంచేందుకు సహాయపడుతుంది. మనం తిన్న ఆహారాన్ని వెంటనే జీర్ణం చేసే గుణాలు యాలకుల్లో ఉంటాయి. ఇందులో ఉండే ఔషధ గుణాలు జీర్ణశక్తిని మెరుగుపరుస్తాయి. యాసిడ్ రిఫ్లక్స్, గ్యాస్ట్రిక్ రుగ్మతలను ఎదుర్కొనే లక్షణాలు యాలకుల్లో ఉంటాయి. యాలకులు గుండెకు చాలా మంచివి. వీటిలో పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. యాలకుల్లో ఉండే పొటాషియం గుండె పని తీరును, అధికరక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.

# దానిమ్మ రసం తాగితే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు..




దానిమ్మలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటుంది. కానీ అధిక మొత్తంలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ నివేదిక ప్రకారం.. గ్రీన్ టీ లేదా రెడ్ వైన్ కంటే దానిమ్మలో మూడు రెట్లు ఎక్కువ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి కణాలను రక్షించడమే కాకుండా శరీరంలో మంటను కూడా తగ్గిస్తాయి. కాబట్టి దానిమ్మ లేదా దాని రసం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం. ఓ నివేదిక ప్రకారం.. దానిమ్మపండులో ప్యూనికాలాజిన్స్ లేదా ఎల్లాగిటానిన్స్ అని పిలువబడే పాలీఫెనాల్ సమ్మేళనాలు ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు మీ ధమని గోడలు గట్టిపడకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్, ఫలకం పేరుకుపోవడాన్ని తగ్గిస్తాయి. దానిమ్మ రసంలో ఆంథోసైనిన్‌లు, ఆంథోక్సాంటిన్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది అథెరోస్క్లెరోసిస్‌ను నివారిస్తుంది. అంటే ధమనులలో కొలెస్ట్రాల్, కొవ్వు ఏర్పడకుండా చేస్తుంది. ఇది హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్‌ను కూడా పెంచుతుంది. ఇది స్ట్రోక్, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. దానిమ్మలో యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ రెండూ ఫ్రీ రాడికల్స్ మీ కణాలకు హాని కలిగించకుండా నిరోధించడంలో సహాయపడతాయి. కొన్ని ప్రారంభ అధ్యయనాలలో ప్రోస్టేట్, రొమ్ము, ఊపిరితిత్తులు, కడుపు క్యాన్సర్‌ను నివారించడంలో దానిమ్మ సహాయకరంగా ఉన్నట్లు తేలింది.

# తరచూ గ్రీన్ యాపిల్ తీసుకుంటే చాలు



గ్రీన్ ఆపిల్ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. తరచూ గ్రీన్ ఆపిల్ తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలను పొందవచ్చు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆకుపచ్చ రంగులో ఉండే ఈ గ్రీన్ ఆపిల్లో అనేక రకాల పోషకాలు విటమిన్లు ఉంటాయి. కాబట్టి ప్రతిరోజు వారి ఆహారంలో ఒక గ్రీన్ ఆపిల్ పండును భాగం చేసుకుంటే అనేక రకాల రోగాలు మన దరి చేరకుండా చూసుకోవచ్చు. విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ వంటి పోషకాలు జీర్ణ వ్యవస్థ లోపాలను సరిదిద్దడంలో తోడ్పడతాయి. రక్తంలో కొలెస్ట్రాలను కరిగించడం, రక్తపోటు సమస్యలను పోగొట్టడంలో సహాయకరిగా పనిచేస్తుంది. తద్వారా గుండె జబ్బుల సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. తక్కువ కొవ్వు ఉండడం కారణంగా గుండెకు రక్తప్రసరణ సక్రమంగా జరిగేలా సహాయపడుతుంది. శరీరంలో కణాల పునర నిర్మాణం కణాల కూడా దేశానికి గ్రీన్ యాపిల్ లో ఉండే ఆంటీ ఆక్సిడెంట్లు తోడ్పడతాయి. ఒత్తిడి కారణంగా వచ్చే మైగ్రేన్ తలనొప్పి నుండి విముక్తికి గ్రీన్ ఆపిల్ తినడం మంచిది. జుట్టు పెరుగుదలకు చుండ్రు నివారణకు జుట్టు రాలే సమస్యలు తొలగిస్తుంది. చర్మం కాంతివంతంగా ఉండటమే కాకుండా కాలేయం రక్షణకు ఉపయోగపడుతుంది. థైరాయిడ్ గ్రంధి సమస్యలు కీళ్ల సంబంధిత వ్యాధులను నివారిస్తుంది. మతిమరుపుతో బాధపడేవారు రోజుకు ఒక గ్రీన్ ఆపిల్ తీసుకుంటే ఆ సమస్య నుండి ఈజీగా బయటపడవచ్చు. ముఖ్యంగా చిన్నారులకు రోజుకు ఒక ఆపిల్ ఇవ్వటం వల్ల వారి భవిష్యత్తు ఆరోగ్యం ఆనందమయంగా సాగుతుంది. మొటిమలు నివారించడంతోపాటు కళ్ళ కింద ఉండే నల్లటి వలయాలు తొలగిపోయేలా చేస్తుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా నివారిస్తుంది. ఎప్పుడు యవ్వనంగా ఉండేలా చేస్తుంది. మెదడులో ఎసిటైల్ కూలింగ్ స్రావాన్ని పెంచడం ద్వారా న్యూరో ట్రాన్స్మిటర్ల పనితీరు మెరుగైన్ సమస్య నుండి విముక్తి లభించేలా చేస్తుంది... ప్రతిరోజు ఒక యాపిల్ తినే వారిలో కాలేయ, పేగు, రొమ్ము క్యాన్సర్ లాంటి జబ్బులు దరి చేరవు.

# మొబైల్ చూస్తూ అన్నం తింటున్నారా..



ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ ల వినియోగం ఎలా ఉందో మనందరికీ తెలిసిందే. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరు కూడా ఆండ్రాయిడ్ ఫోన్ లనే ఉపయోగిస్తున్నారు. ఈ ఫోన్స్ అనేవి జీవితంలో ఒక భాగం అయిపోయాయి. మరి పిల్లలు అయితే స్మార్ట్ ఫోన్ లకి బానిసలు అయిపోతున్నారు. ప్రస్తుతం పిల్లలు ఫోన్ చూస్తూ అన్నం తింటున్నారు. అయితే రెండు సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉన్న పిల్లల్లో 90% మంది సెల్ ఫోన్ చూస్తూ అన్నం తింటున్నారని అధ్యయనాల్లో తేలింది. కేవలం పిల్లలు మాత్రమే కాకుండా పెద్దలు కూడా ఇలా భోజనం చేస్తూ ఏదైనా ఇతర పదార్థాలు తింటూ సెల్లు చూస్తూ ఉంటారు. ఇలా మొబైల్ ఫోన్ చూస్తూ ఆహారం తినడం అన్నది అంత మంచి విషయం కాదు. దీని వలన వారిపై మానసికంగా, శారీరకంగా చెడు ప్రభావం పడుతుంది. పిల్లలు ఎక్కువగా స్మార్ట్ ఫోన్ చూస్తే, అది మెదడుపై ప్రభావం చూపిస్తుంది. సెల్ ఫోన్ చూసే పిల్లలు నలుగురిలో కంటే ఎక్కువగా ఒంటరిగా ఉండడానికి ఇష్టపడతారు. ఎవరితో సరిగా మాట్లాడరు. ఇదే దీర్ఘకాలంలో ఇతర సమస్యలకు దారితీస్తుంది. పిల్లలు మొబైల్ చూస్తూ ఫోన్ తినడం వలన వాళ్ళు ఏది తింటున్నారో కూడా గమనించరు. ఏదో ఒకటి తింటున్నాం అనుకుంటారు తప్ప వాళ్ల తినే ఆహారం రుచి తెలియదు. తిండి బాగుందో లేదో కూడా అర్థం కాదు. ఫోన్ చూస్తూ కొందరు ఎక్కువగా ఆహారం తింటుంటారు మరికొందరు తక్కువగా తింటారు.

# యాపిల్ వలన బోలెడు ప్రయోజనాలు.....



ప్రతి సీజన్‌లో యాపిల్స్ అందుబాటులో ఉన్నప్పటికీ శీతాకాలంలో చాలా మంచి యాపిల్‌లు కనిపిస్తాయి. యాపిల్‌లో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో డైటరీ ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, విటమిన్ సి, బి6, విటమిన్ ఇ, విటమిన్ కె, ప్రోటీన్, పిండి పదార్థాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఆపిల్ కూడా చాలా ఆమ్లంగా ఉంటుంది. ఇందులో స్థాయి 3- 3.5 వరకు ఉంటుంది. ఇది నిమ్మకాయ కంటే తక్కువ ఆమ్లంగా ఉంది. దీంతో మీరు ప్రతి ఆహారంతో యాపిల్స్ తినలేరు. డైటీషియన్ ప్రకారం.. మీరు తరచుగా యాపిల్స్ తినేటప్పుడు కొన్ని తప్పులు చేస్తుంటారు. యాపిల్ తినేటప్పుడు ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. గ్యాస్, అజీర్ణం ఉన్నవారు అంటే కడుపు సంబంధిత సమస్యలు ఉన్నవారు ఖాళీ కడుపుతో ఆపిల్ తినడం మానుకోవాలి. ఆపిల్ తిన్న 2 గంటల తర్వాత మాత్రమే తినాలి. కొంతమంది పాల ఉత్పత్తులతో ఆపిల్ తింటారు. పాలు, పెరుగు, జున్ను, వెన్నతో యాపిల్ తినడం ఇష్టం. కానీ ఇలా చేయడం మానుకోవాలి. ఎందుకంటే యాపిల్‌లో పాల ఉత్పత్తులతో చర్య తీసుకోగల సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. దీని వల్ల జీర్ణం కావడంలో ఇబ్బంది ఏర్పడవచ్చు. మార్కెట్‌లో లభించే యాపిల్ షేక్స్‌ను పాలు కలిపి తయారు చేసినందున వాటిని తాగకూడదు. ఇది ప్రేగులను కూడా ప్రభావితం చేస్తుంది. పాలతో యాపిల్ తినడం వల్ల చర్మ సంబంధిత సమస్యల ప్రభావం కూడా పెరుగుతుంది. చర్మ వ్యాధులు, సోరియాసిస్, తామర మొదలైనవి. యాపిల్, అరటి, బంగాళదుంప, పియర్‌లలో పాలీఫెనాల్ ఆక్సిడేస్ ఎంజైమ్‌లు ఉన్నాయని మీరు తరచుగా చూసి ఉంటారు.

# గుమ్మడి గింజలు ఇలా తీసుకుంటే ఏ జబ్బు రాదు?

గుమ్మడి గింజలు ఇలా తీసుకుంటే ఏ జబ్బు రాదు? గుమ్మడి గింజలు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మెగ్నీషియం ఎముకల పెరుగుదలకు, బలానికి మంచిది. ఆహారంలో తగినంత మొత్తంలో మెగ్నీషియం తీసుకున్న వ్యక్తులు వారి ఎముకలలో ఖనిజ సాంద్రతను కలిగి ఉంటారని నిపుణులు చెబుతున్నారు. ఇది ఎముక పగుళ్లు, బోలు ఎముకల వ్యాధి వంటి ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుంది. మెగ్నీషియం లోపం వల్ల వచ్చే మరో దుష్ప్రభావం రక్తంలో కాల్షియం స్థాయి కూడా తగ్గుతుంది.



# అన్నీ అనుకూలిస్తే పుష్ప-3



ప్రతిష్టాత్మక బెర్లిన్ 74వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో భారతీయ సినిమా తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం అల్లు అర్జున్‌ని వరించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం బెర్లిన్‌లో జరుగుతున్న చిత్రోత్సవాల్లో బన్నీ పాల్గొంటున్నారు. ఇదిలావుంటే.. ఈ చిత్రోత్సవాల్లో 'పుష్ప ది రైజ్' చిత్రాన్ని కూడా ప్రదర్శించనుండటం విశేషం. ఈ సందర్భంగా బన్నీ 'పుష్ప' ఫ్రాంచైజ్‌పై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ' విదేశాలలోని ప్రేక్షకుల మనోభావాలను కూడా దృష్టిలో పెట్టుకొని సినిమాలు చేయాల్సిన అవసరం ఇప్పుడు మాపై ఉంది. ఈ చిత్రోత్సవాల్లో 'పుష్ప'ను ప్రదర్శించనున్నారన్న విషయం తెలిసినప్పట్నుంచీ నాలో తెలియని ఉత్సాహం. 'పుష్ప'ను ఎలా ఆదరిస్తారో చూడాలనుకుంటున్నా. 'పుష్ప' నా కెరీర్‌కే ప్రత్యేకం. పార్ట్-2 నే కాదు. 'పార్ట్-3' కూడా చేయాలనుకుంటున్నాం. అన్నీ అనుకూలిస్తే చేసే అవకాశం కూడా లేకపోలేదు. కొనసాగించడానికి తగిన స్టఫ్ ఈ కథలో ఉంది. ఆలోచనలు కూడా ఉన్నాయి. మొదటి భాగంతో పోలిస్తే మలిభాగంలో పాత్రల మధ్య సంఘర్షణ బలంగా ఉంటుంది. ముఖ్యంగా పుష్పరాజ్, భన్వర్‌సింగ్ షెకావత్‌ల పాత్రల మధ్య వచ్చే సన్నివేశాలు థ్రిల్‌కి గురిచేస్తాయి' అంటూ చెప్పుకొచ్చారు బన్నీ. సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప' చిత్రం అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్‌ని కట్టబెట్టింది. అంతేకాక, జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడిగా నిలబెట్టింది. ఇప్పుడు అదే సినిమా ప్రతిష్టాత్మక బెర్లిన్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ప్రదర్శింపబడటంతో అల్లు అర్జున్ ఖ్యాతి ప్రపంచానికి చాటినట్లయింది.

# మహాశివరాత్రికి భీమా



గోపీచంద్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భీమా'. ఏ.హర్ష దర్శకత్వంలో శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా శనివారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో గోపీచంద్ పర్ఫార్మెన్స్ మరో స్థాయిలో ఉంటుంది. యాక్షన్ ఘట్టాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయి. అత్యుత్తమ సాంకేతిక విలువలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: స్వామి జె గౌడ, సంగీతం: రవి బస్రూర్, సంభాషణలు: అజ్జు మహంకాళి, దర్శకత్వం: ఏ. హర్ష.

## వారిని స్ఫూర్తిగా తీసుకుంటా!

తెలుగులో తన అరంగేట్ర చిత్రం 'సీతారామం' ఎన్నో గొప్ప జ్ఞాపకాలను మిగిల్చిందని, ఆ సినిమాలోని సహ నటులు దుల్కర్ సల్మాన్, రష్మిక మందన్న ద్వారా కెరీర్‌కు సంబంధించిన ఎన్నో విషయాలను నేర్చుకున్నానని చెప్పింది కథానాయిక మృణాల్ ఠాకూర్. మరాఠీ, హిందీ చిత్రాల్లో నటించినా అంతగా గుర్తింపుకు నోచుకొని ఈ భామ 'సీతారామం' చిత్రంతో ఒక్కసారిగా అగ్ర నాయికల జాబితాలోకి చేరింది. ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళంలో ఈ అమ్మడికి భారీ అవకాశాలొస్తున్నాయి. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ 'సీతారామం' సినిమా సంగతులను పంచుకుంది. 'రష్మిక మందన్న ఎనర్జీని చూస్తే నిజంగా ఆశ్చర్యమేస్తుంది. ఎన్ని గంటలు పనిచేసినా ఆమెలో అలసట కనిపించదు. ఇక పాత్రల ఎంపికలో ఆమె చాలా ప్రత్యేకం. 'సీతారామం'లో అఫ్రిన్ వంటి క్యారెక్టర్ చేయాలంటే చాలా ధైర్యం కావాలి. ఆ పాత్రను ఆమె తప్ప మరెవరూ చేయలేరు' అంటూ పొగడ్తల్లో ముంచెత్తింది. దుల్కర్ సల్మాన్ గురించి మాట్లాడుతూ%ూ%ఏ భాషలో మంచి పాత్ర దొరికినా వెంటనే ఒప్పుకోవడం సినిమా పట్ల ఆయనకున్న పాషన్‌కు నిదర్శనమని, ఏ జోనర్ చిత్రంలోనైనా ఆయన పర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంటుందని పేర్కొంది. కెరీర్‌పరంగా తాను వారిద్దరిని స్ఫూర్తిగా తీసుకొని సినిమాలను ఎంపిక చేసుకుంటున్నానని మృణాల్ ఠాకూర్ చెప్పింది. ప్రస్తుతం ఈ భామ తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్'చిత్రంలో నటిస్తున్నది. ఏప్రిల్ 5న ఈ సినిమా విడుదలకానుంది.




# నాభి అందం చూపిస్తూ సైలెన్స్ అంటే ఎలా..?

మొదటి సినిమాలో చాలా అల్లరిగా కనిపించిన జాతి రత్నాలు బ్యూటీ ఫారియా అబ్దుల్లా కుర్రాళ్ళ మనసులో చిట్టిగా అలానే నిలిచిపోయింది. తర్వాత పలు డిఫరెంట్ సినిమాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ కూడా ఆమెకు మొదటిసారి వచ్చినంత గుర్తింపు మాత్రం ఆ తర్వాత రాలేదు. అయినప్పటికీ కూడా ఏమాత్రం కాన్ఫిడెన్స్ కోల్పోకుండా డిఫరెంట్ కదలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫారియా అబ్దుల్లా సోషల్ మీడియాలో కూడా చాలా చలాకీగా కనిపిస్తూ ఉంటుంది. అప్పుడప్పుడు తన గ్లామర్ తో కూడా అమ్మడు షాక్ ఇచ్చేలా దర్శనమిస్తోంది. రీసెంట్ గా ఈ బ్యూటీ ఇచ్చిన మరొక స్టిల్ చూస్తే ఎవరైనా సరే షాక్ అవ్వాల్సిందే. గతంలో ఇంతకంటే ఘాటుగా కనిపించినప్పటికి కూడా ఈ లుక్కు మాత్రం చాలా అందంగా ఉంది అంటూ పాజిటివ్ రియాక్ట్ అవుతున్నారు. షర్టు బటన్స్ తీసేసిన అమ్మడు చాలా గ్లామర్ గా హైలైట్ గా నిలిచింది. నాబి అందాలను హైలెట్ చేస్తూ మళ్ళీ సైలెన్స్ అంటే ఎలా అని కామెంట్ చేసురున్నారు. నెవ్వర్ బిఫోర్ అనేలా స్టిల్ ఇచ్చిన ఈ బ్యూటీ ఫోటోకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. ఇక ఈ బ్యూటీకి మాత్రం మంచి గ్లామర్ రోల్ పడితే ఆమె రేంజ్ పెరిగే అవకాశం ఉంటుంది అని కూడా పాజిటివ్గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఫారియా కూడా అదే తరహాలో అవకాశాలు అందుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. లవ్ ఏ65 రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు కాకుండా డిఫరెంట్ కంటెంట్ ఉన్న సినిమాలలో గ్లామర్ రోల్స్ చేస్తే బాగుంటది అనే ఆలోచనతో అడుగులు వేస్తోంది. ఇక చివరిగా ఈ బ్యూటీ రవితేజ రావణాసుర సినిమాలో ఒక ప్రత్యేకమైన పాత్రలో నటించింది. అయితే ఆ సినిమా మాత్రం అనుకున్నంత స్థాయిలో సక్సెస్ కాలేదు. ప్రస్తుతం చేతిలో రెండు సినిమాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఒకటి తమిళంలో రూపొందుతుండగా మరొకటి తెలుగులో అల్లరి నరేష్ సినిమా కావడం విశేషం. ఎలాగైనా ఏ రెండు సినిమాలతో మళ్ళీ బౌన్స్ ప్యాక్ అవ్వాలని చూస్తోంది. ఆ మధ్య ఈ బ్యూటీ ఒక లేడీ ఓరియంటెడ్ సినిమా చేసేందుకు కూడా ఒప్పుకుంది. కానీ మళ్ళీ ఎందుకో ఆ సినిమా అప్డేట్స్ ఆ తర్వాత పెద్దగా రాలేదు. మరి స్టార్ హీరోలతో ఫారియా ఎప్పుడో చాన్స్ అందుకుంటుందో చూడాలి.




# భారత్‌లో మరో రెండు ఈవీ సూపర్ బైక్స్ లాంచ్....!



గోవాకు చెందిన ఎలక్ట్రిక్ వెహికల్ స్టార్టప్ కబీరా మొబిలిటీ నవీకరించిన కేఎం 3000 ఎంకే 2, కేఎం 4000 ఎంకే2 ఎలక్ట్రిక్ మోటార్‌సైకిళ్లను విడుదల చేసింది. వీటి ధర వరుసగా రూ. 1.74 లక్షల నుంచి రూ. 1.76 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకూ ఉంటుంది. ఈ మోడల్‌లు ఫాక్స్‌కాన్ సహకారంతో అభివృద్ధి చేశారు. ముఖ్యంగా వినూత్న అల్యూమినియం కోర్ హబ్ మోటార్ పవర్‌ట్రెయిన్ ఫీచర్‌తో ఈవీ ప్రియులను ఆకట్టుకుంటాయని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. నవీకరించిన కేఎం 3000 రెండు వేరియంట్‌లలో లభిస్తుంది. కేఎం3000, కేఎం 3000 వీ వేరియంట్లు కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయి. ఈ బైక్స్ పూర్తి ఫెయిర్డ్ డిజైన్‌తో ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కబీరా ఈవీ బైక్స్ గురించి వివరాలను తెలుసుకుందాం. కేఎం 3000 బైక్ 4.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ద్వారా శక్తిని పొందుతుంది. అలాగే 178 కిలోమీటర్ల సర్టిఫైడ్ పరిధిని అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొంటున్నారు. కేఎం 3000 వీ 5.15 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ద్వారా 201 కిలోమీటర్లకు పరిధిని అందిస్తుందని వివరిస్తున్నారు. ఈ రెండు వేరియంట్‌లలో 3 రైడింగ్ మోడ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఎకో, సిటీ, స్పోర్ట్స్‌తో పాటు పార్కింగ్, రివర్స్ మోడ్‌లు అందుబాటులో ఉంటాయి. ఈ రెండు వేరియంట్‌లు 12 కేడబ్ల్యూ (16.09 బీహెచ్‌పీ) గరిష్ట శక్తిని, 192 ఎన్‌ఎం గరిష్ట టార్క్‌ను అందిస్తాయి. ఛార్జింగ్ సౌలభ్యం 1500 వాట్స్ ఆన్‌బోర్డ్ ఛార్జర్ ద్వారా చార్జింగ్ చేసుకోవచ్చు. ఎంకే 2 కేఎం 4000 నేక్డ్ బైక్ స్టైల్‌ను పొందుతుంది. అదే విధంగా కేఎం 4000, కేఎం 4000 వీ కేఎం3000కి ఒకే విధమైన పవర్‌ట్రెయిన్ కాన్ఫిగరేషన్‌లు, పనితీరు కొలమానాలతో రెండు వేరియంట్‌లలో అందించబడుతుంది. మరింత సరళీకృతం చేయడానికి కేఎం 4000, కేఎం 3000 అన్ని అంశాలతో వీ వేరియంట్‌లను అందుతుంది.

## రెడ్డీస్ లాభం 1,379 కోట్లు..
## క్యూ3లో 11 శాతం పెరిగిన ప్రాఫిట్




రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.1,379 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,247 కోట్లతో పోలిస్తే 11 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.6,770 కోట్ల నుంచి రూ.7,215 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికా, యూరప్ మార్కెట్లు ఆశాజనకంగా ఉండటం కంపెనీకి కలిసొచ్చింది. ముఖ్యంగా ఇక్కడి మార్కెట్లోకి కొత్త ఔషధాలను విడుదల చేయడంతోపాటు గత మందులకు డిమాండ్ అధికంగా ఉండటం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికాలో కంపెనీ విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 9 శాతం ఎగబాకి రూ.3,349 కోట్లకు చేరుకున్నాయి. యూరప్ నుంచి రావాల్సిన ఆదాయం 15 శాతం భారత్‌లో కంపెనీ ఔషధాలను విక్రయించడంతో రూ.1,180 కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే త్రైమాసికం కంటే ఇది 5 శాతం అధికం. అలాగే అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి రూ.1,283 కోట్లు లభించాయి. అంతర్జాతీయంగా జనరిక్ ఔషధాలు విక్రయించడంతో రూ.6,309 కోట్ల నిధులు సమకూరాయి. ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో రూ.20,833 కోట్ల ఆదాయంపై రూ.4,261 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఔరిజెన్ ఆంకాలజీలో రూ.650 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనకు బోర్డు అనుమతినిచ్చింది. కంపెనీ షేరు ధర రూ.5,845.75 వద్ద ముగిసింది.

## ఈసారి ఐటీ జాబ్స్ 60 వేలు మాత్రమే...!



**న్యూఢిల్లీ :** టెక్నాలజీ పరిశ్రమ 2023ు24 ఆర్థిక సంవత్సరంలో 60 వేల కొత్త ఉద్యోగాలను ఇవ్వనున్నాయి. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 54.30 లక్షలకు చేరుకుంటుంది. ఈ విషయాన్ని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్కామ్) వెల్లడించింది. అయితే, గత ఆర్థిక సంవత్సరంలో టెక్ రంగం సృష్టించిన 2.7 లక్షల ఉద్యోగాలతో పోల్చితే ఇది చాలా తక్కువ. యునైటెడ్ స్టేట్స్, ఐరోపాలోని కీలక మార్కెట్లలో ఆర్థిక మందగమనం కారణంగా ఐటీ పరిశ్రమ డిమాండ్ ఒత్తిడిని ఎదుర్కొంటున్నది. దీంతో ఉద్యోగాల సంఖ్య తగ్గిందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.

## గో ఫస్ట్‌పై అజయ్ సింగ్ ఆసక్తి...!

న్యూఢిల్లీ: గత మేలో కార్యకలాపాలు నిలిపివేసిన, దివాలా ప్రక్రియలో ఉన్న విమానయాన సంస్థ గో ఫస్ట్‌ను సొంతం చేసుకోవడం కోసం బిజీ బీ ఎయిర్‌వేస్‌తో కలిసి స్పైస్‌జెట్ అధిపతి అజయ్ సింగ్ వ్యక్తిగత బిడ్ దాఖలు చేశారు. స్పైస్‌జెట్ కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటం గమనార్హం. ఈ కంపెనీ వ్యయ నియంత్రణ కోసం 1000 మంది సిబ్బంది తొలగింపుతో పాటు మరికొన్ని చర్యలు తీసుకుంటోంది. అదనపు నిధులనూ సమీకరిస్తోంది. ఈ దశలో గో ఫస్ట్‌పై అజయ్‌సింగ్ ఆసక్తి తెలపడం గమనార్హం. ఆర్థిక సమస్యల కారణంగా గతేడాది మే 3న గో ఫస్ట్ తన సేవలను నిలిపివేసి, అదే నెల 10న ఎన్‌సీఎల్‌టీకి దివాలా దరఖాస్తు సమర్పించింది. మరో వైపు, షార్జాకు చెందిన స్కై వన్ ఎఫ్‌జడ్‌ఈ కూడా గో ఫస్ట్ కోసం బిడ్ దాఖలు చేసినట్లు ఆ కంపెనీ ఛైర్మన్ జైదీప్ మిర్చానందాని తెలిపారు. ఈ సంస్థ కార్గో చార్టర్స్‌తో పాటు వివిధ విమానయాన సేవలను అందిస్తోంది. అంతక్రితం ఆఫ్రికాకు చెందిన సఫ్రిక్ ఇన్వెస్ట్‌మెంట్ కూడా గో ఫస్ట్ కొనుగోలుపై ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కొత్త విమానయాన కంపెనీకి స్పైస్‌జెట్ ఒక నిర్వహణ భాగస్వామిగా సిబ్బంది, సేవలు, నైపుణ్యాన్ని అందజేస్తుంది.




తద్వారా వ్యయ నియంత్రణ, ఆదాయ వృద్ధితో పాటు మార్కెట్‌లో కంపెనీ స్థానం బలోపేతం కాగలద'ని స్పైస్‌జెట్ పేర్కొంది. అందులో బిజీ బీకి సంబంధించిన వివరాలను మాత్రం వెల్లడించలేదు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వద్ద లభించిన సమాచారం ప్రకారం.. 2017 ఏప్రిల్ 19న బిజీ బీ కంపెనీ ఏర్పడింది. 'గోఫస్ట్‌కు దేశీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఉన్న స్లాట్లు, అంతర్జాతీయ రద్దీ హక్కులున్నాయి. అంతక్రితమే 100 ఎయిర్‌బస్ నియో విమానాలకు ఆర్డరు కూడా ఇచ్చింది. ఈ విశ్వసనీయ బ్రాండ్‌కు పునరుజ్జీవం ఇచ్చే విషయంలో, భాగస్వామిని అవుతుండడం సంతోషంగా ఉంద'ని ఈ సందర్భంగా అజయ్ సింగ్ పేర్కొన్నారు.

## పేటీఎంకు మరో ఎదురుదెబ్బ..!
## జాబితా నుంచి తొలగించిన ఐహెచ్‌ఎంసీఎల్..!





పేటీఎం పేమెంట్స్ బ్యాంకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం బ్యాంక్‌ను తొలగించింది. ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో ఐహెచ్‌సీఎల్ ఈ నిర్ణయం తీసుకున్నది. పేటీఎం పేమెంట్స్ బ్యాంకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం బ్యాంక్‌ను తొలగించింది.

## పసిడి డిమాండ్ 900 టన్నులు....!




**న్యూఢిల్లీ :** భారత్‌లో పసిడికి డిమాండ్ అంతకంతకు పెరుగుతున్నది. గరిష్ఠ స్థాయిలో ధరలు కొనసాగుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం ఆగడం లేదు. ప్రస్తుత సంవత్సరంలో దేశీయంగా 900 టన్నుల పసిడికి డిమాండ్ ఉంటుందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా ఎండీ సోమసుందరం తాజాగా వెల్లడించారు. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో డిమాండ్ అంతంత మాత్రమే ఉన్నప్పటికీ, రెండో సగభాగంలో బంగారం అమ్మకాలు ఊపందుకునే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. 2023లో 745.7 టన్నుల విలువైన పసిడి విక్రయాలు జరిగాయి. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 3 శాతం తగ్గింది. గడిచిన ఐదేండ్లుగా భారత్‌లో పసిడి అమ్మకాలు 700 టన్నుల నుంచి 800 టన్నుల స్థాయిలోనే నమోదవుతున్నాయి. కానీ, ఈ ఏడాది మాత్రం 800-900 టన్నుల స్థాయికి చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయని చెప్పారు. దేశ ఆర్థిక రంగం పరుగులు పెడుతుండటం, అధిక ఆదాయ వనరులు సమకూరుతుండటం ఇందుకు కారణమని ఆయన చెప్పారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశాలుండటంతో డిమాండ్ మరింత పెరగడానికి దోహదపడనున్నదన్నారు. ఈ ఏడాది సాదరణ ఎన్నికలు జరుగుతుండటంతో పుత్తడికి డిమాండ్ పెరిగేందుకు ఆస్కారం ఉన్నదని పేర్కొన్నారు. స్విట్జర్లాండ్, యూఏఈ, పెరూ, ఘనా దేశాల నుంచి భారత్ అత్యధికంగా పసిడి దిగుమతి చేసుకుంటున్నది. ప్రస్తుతం దేశీయంగా ధరలు తగ్గుముఖం పట్టాయని, దీంతో ఈ ఏడాది మరో 100 టన్నులు పెరిగేందుకు ఆస్కారం ఉన్నదని పేర్కొన్నారు. అంతర్జాతీయ దేశాలు అనిశ్చిత పరిస్థితి నెలకొనడంతో 2023లో బంగారం ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఈ ఏడాది ద్వితీయార్థంలో పలు సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటంతో పుత్తడికి డిమాండ్ పెరిగేందుకు అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

## పేటియం ఫాస్టాగ్ జారీపై నిషేధం....!




**న్యూఢిల్లీ :** పేటియం పేమెంట్ బ్యాంక్ లిమిటెడ్ (పిపిబిఎల్) మరో ఎదురు దెబ్బ తగిలింది. తాజాగా ఫాస్టాగ్‌లు జారీ చేయకుండా నిషేధం విధించారు. ఎన్‌హెచ్‌ఎఐకి చెందిన ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సిఎల్) ఆధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటియం బ్యాంక్‌ను తొలగించింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో ఐహెచ్‌సిఎల్ ఈ నిర్ణయం తీసుకుంది. తాము ప్రకటించిన 32 బ్యాంకుల నుంచే ఫాస్టాగ్‌లు తీసుకోవాలని సూచించింది. భారత్‌లో ఎనిమిది కోట్ల మందికి పైగా ఫాస్టాగ్ వినియోగదారులు ఉన్నారని ఎన్‌హెచ్‌ఎఐ ఉన్నతాధికారి తెలిపారు. ఫాస్టాగ్ జారీల్లో పేటియంకు 30 శాతం వాటా ఉందన్నారు. గతేడాది జనవరిలో కూడా ఓ సారి పేటియం ఫాస్టాగ్‌ల జారీపై ఆంక్షలు విధించింది. ఇటీవల ఆర్‌బిఐ దాదాపు అన్ని పేటియం సేవలపై ఆంక్షలు ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి 29 తర్వాత కొత్త అకౌంట్స్, డిపాజిట్లు, క్రెడిట్ ట్రాన్సాక్షన్స్ జరుపొద్దని జనవరి 31న ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఆ సంస్థ ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపగా.. మరోవైపు స్టాక్ మార్కెట్‌లో పేటియం షేరు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుంది. ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్ కేసులో పేటియం అధికారులను ఇడి విచారిస్తోన్న విషయం తెలిసిందే

## 2జీ, 3 జీ సేవలను పూర్తిగా నిలిపివేయండి..
## ట్రాయ్‌కు జియో, వొడాఫోన్ ఐడియా ప్రతిపాదనలు




దేశంలో ఒకవైపు ఇంటర్నెట్ సేవలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. 4జీ, 5జీ అంటూ టెలికం సంస్థలు తమ నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయి. అయినప్పటికీ 2జీ, 3జీ సర్వీసులు వాడేవాళ్లు దేశంలో చాలానే ఉన్నారు. గ్రామాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో పెద్దవాళ్లు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జీ సేవలనే వినియోగించుకుంటున్నారు. అయితే అలాంటి వాళ్లకు షాక్ ఇచ్చేందుకు జియో, వొడాఫోన్ ఐడియా సిద్ధమయ్యాయి. 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా ఇంకా 2జీ, 3జీ సేవలు అందించడం అవసరం లేదని.. వాటిని పూర్తిగా నిలిపివేయాలని తాజాగా టెలికం నియంత్రణ సంస్థ ( ట్రాయ్)కు ప్రతిపాదించాయి. దీనికి సంబంధించి కేంద్రమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించాయి. 2జీ/3జీ సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ట్రాయ్‌కు జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్‌లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జీ, 5జీలోకి మారతారని అభిప్రాయప డింది. దీనివల్ల అనవసరపు నెట్‌వర్క్ వినియోగ భారం తగ్గుతుందని వివరించింది.

గరుడ వార్త



# విజన్ 2050

హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రులు చంద్రబాబు, వైఎస్ఆర్, కెసిఆర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గత ముప్పై ఏళ్లుగా గత ప్రభుత్వాలు హైదరాబాద్



నగరాన్ని అభివృద్ధిలో ఎంతో అభివృద్ధి చేశారని, రాజకీయాలకు అతీతంగా గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు, అనుభవాలను ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందని చెప్పారు. అభివృద్ధి విషయంలో వారి నిర్ణయాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా నానక్‌రాంగూడ లో అగ్నిమాపక సేవల శాఖ ప్రధాన కార్యాల యం, తెలంగాణ రాష్ట్ర విపత్తుల స్పందన కేంద్రం ను ఆదివారం సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సనత్ నగర్ అగ్నిమాపక కార్యాలయాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అగ్నిమాపక శాఖ కేవలం అగ్ని ప్రమాదాల నివారణకే కాదని, ఎన్నో విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు అమూల్యమని కితాబిచ్చారు. అగ్నిప్రమాదాల్లో సిబ్బంది ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడారని చెప్పారు. అగ్నిమాపక శాఖకు మం చి భవనం లేకపోవడం సరికాదని తెలిపారు. శాంతి భద్రతలు బాగుంటేనే నగరం అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిపై కొందరికి కొన్ని అపోహలు ఉన్నాయని, వాటి గురించి చర్చించుకుంటే ఎలాంటి ప్రయోజనం లేదని పేర్కొన్నారు. నగర శివారు ప్రాంతాలకు త్వరలోనే రీజినల్ రింగ్ రోడ్డు వస్తుందని చెప్పారు. రింగు రోడ్డు చుట్టూ మెట్రో రైలు సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. హైదరాబాద్‌తో పాటు మొత్తం తెలంగాణ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామన్నారు.

**తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్**

హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రీజినల్ రింగ్ రోడ్డును త్వరలోనే తీసుకువస్తామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రింగ్ రోడ్డు చుట్టూ మెట్రో రైల్ సదుపాయం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి మెగా మాస్టర్ ప్లాన్ తీసుకువస్తున్నామని చెప్పారు. విజన్2050 విజన్ దిశగా తాము ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. అర్బన్, రూరల్ తెలంగాణను అభివృద్ధి చేస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరం ప్రపంచంతో పోటీ పడుతోందని, ఇక్కడ పెట్టుబడులకు అనువైన ప్రాంతమని, అందుకే మహానగరాన్ని అర్బన్, సెమీ అర్బన్, రూరల్ మూడు భాగాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

**15 ప్రాంతాల్లో ఫార్మా విలేజ్‌లు**

ఫార్మాసిటీ కట్టలేదని కొంత మంది ఆరోపణలు చేస్తున్నారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. అంతర్జాతీయ విమానాశ్రయం పక్కన ఫార్మా పరిశ్రమల ఏర్పాటు సరికాదని చెప్పారు. ఒకే చోట కాకుండా 10 నుంచి -15 ప్రాంతాల్లో ఫార్మా విలేజ్‌లు ఏర్పాటు చేస్తామని, కానీ ఒకేచోట 25 ఎకరాల్లో ఫార్మాసిటీ ఉంటే నగరం కలుషితం అవుతుందని తెలిపారు. అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకుంటే, మేడిగడ్డ వలే అవుతుందని వ్యాఖ్యానించారు. ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని 25 వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్, కాలుష్య రహిత పరిశ్రమలతో ఒక సిటీని ఏర్పాటు చేయబోతున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. పరిపాలనపై తనకు కొంత సహాయం కావాలని, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని, తమ ప్రభుత్వానికి స్పష్టమైన విధానం ఉందని స్పష్టం చేశారు. ఆలోచించి నిర్ణయం తీసుకోవడం తమ విధానమని పేర్కొన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. రూ. 17 కోట్లతో తెలంగాణ రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ప్రధాన కార్యాలయ భవనాన్ని నిర్మించిన క్రిడామ్ హైదరాబాద్ వారిని, సనత్ నగర్ అగ్నిమాపక ఆఫీస్‌ను రూ. 1.5 కోట్లతో నిర్మించిన కిమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రావులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి పట్నం మహేందర్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ జనరల్ నాగిరెడ్డి, హెూం సెక్రెటరీ జితేంద్ర, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (క్యాట్)శాలిని మిశ్రా, క్రిడామ్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కిమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రావు, ప్రతినిధులు, అగ్నిమాపక శాఖ ఆధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల కంచుకోట భద్రతా దళాల కైవసం



సుక్మా: మావోయిస్టులు ఒకప్పుడు సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన ఛత్తీస్‌గఢ్‌లోని పువర్తి గ్రామంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారి భారత జాతీయ పతాకం ఎగిరింది. ఈ గ్రామంలో మొట్టమొదటిసారి భద్రతా దళాలు ఒక పోలీసు క్యాంపును కూడా ఏర్పాటు చేశాయి. ఇది మావోయిస్టుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయగలదని పోలీసులు భావిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న పువర్తి నిషిద్ధ మావోయిస్టు పార్టీకి చెందిన స్వయం ప్రకటిత కమాండర్ హిడ్మాకు, అతని వారసుడు బర్సా దేవాకు స్వగ్రామం. ఈ గ్రామం నుంచే మావోయిస్టులు భద్రతా దళాలపై దాడులు జరిపేందుకు వ్యూహ రచనలు చేసేవారు. ఒక చెవువు, పొలాలు ఉన్న ఈ గ్రామంలో భద్రతా బలగాలను దీటుగా ఎదుర్కొనేందుకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయి. ఆదివారం ఈ గ్రామాన్ని సిఆర్‌పిఎఫ్, రాష్ట్ర పోలీసులకు చెందిన అధికారుల బృందం తనిఖీ చేసింది. మావోయిస్టుల కంచుకోటగా ఒకప్పుడు ఉన్న ఈ గ్రామంలో అటువైపుగా వెళ్లే వారి కదలికలను రహస్యంగా కనిపెట్టడానికి అవసరమైన నిఘా ఏర్పాట్లు కూడా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

గ్రామం నడిబొడ్డున స్కూలుగా ఉన్న ఒక ఇంటిని మావోయిస్టులు తమ విశ్రాంతి గృహంగా మార్చుకున్నారు. ఆ ఇంటి చుట్టూ కూరగాయల మొక్కలను మావోయిస్టులు పెంచుకునేవారు. ఇప్పుడు ఆ ఇంటిని కూడా భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అనేక కిలోమీటర్ల విస్తారంలో ఉన్న ఈ ప్రాంతాన్ని మావోయిస్టులు తమ శిక్షణా శిబిరాల కోసం వినియోగించుకునేవారు. సమీపంలోని గ్రామాలు, తండాల నుంచి యువకులను రిక్రూట్ చేసుకుని వారికి శిక్షణ ఇచ్చేందుకు, సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ ప్రాంతాన్ని మావోయిస్టులు ఉపయోగించేవారు.

మావోయిస్టుల పనితీరు, భద్రతా దళాలపై దాడులు జరపడానికి పన్నిన వ్యూహాలను అవగతం చేసుకోవడానికి ఈ గ్రామ సందర్శన తకు ఉపయోగపడుతుందని భద్రతా దళాలు భావిస్తున్నాయి. ఒకప్పుడు భద్రతా దళాలు, పోలీసులు అడుగెపెట్టడానికి భయపడిన గ్రామంలో ఇప్పుడు పోలీసు క్యాంపు వెలసింది. ఇలాంటివే మరో ఏడు క్యాంపులు గత కొద్ది నెలలుగా మావోయిస్టుల ఒకనాటి స్థావరాలలో ఏర్పడ్డాయి. ఈ క్యాంపులు మావోయిస్టుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని పోలీసులు అంచనా వేస్తున్నారు. పువర్త గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీసు క్యాంపు ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడి నుంచి నిమిషాల వ్యవధిలోనే మావోయిస్టుల కదలికలు ఉన్న ప్రాంతాన్ని భద్రతా దళాలు చేరుకోవచ్చు. గతంలో ఆయా ప్రాంతాలను చేరుకోవాలంటే పోలీసులకు అనేక గంటల సమయం పట్టేది. కాగా..పువర్తి గ్రామంలో హిడ్మా తల్లిని సుక్మా పోలీసు సూపరింటెండెంట్ ఆదివారం కలుసుకుని ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయాన్ని అందచేస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు కార్యకలాపాల నుంచి దూరంగా ఉండాలని, ప్రభుత్వ పథకాలన్నీ అందేలా చూస్తామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామస్తుల సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు. జనవరి 30న టేకల్‌గూడ పోలీసు క్యాంపుపై మావోయిస్టులు దాడి జరిపి ముగ్గురు సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని హతమార్చిన నేపథ్యంలో పోలీసులు పువర్తి గ్రామాన్ని తమ స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. ఈ దాడిలో పలువురు సైనికులు గాయపడ్డారు.

# డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను ప్రారంభించిన నేవి చీఫ్ అడ్మిరల్ హరికుమార్



మహారాష్ట్రలోని పుణేలో వివిధ రక్షణ ప్రాజెక్టులపై పనిచేస్తున్న నిబే డిఫెన్స్, ఏరోస్పేస్ తయారీ ప్లాంట్‌ను భారత నావికాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ సోమవారం ప్రారంభించారు. రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్ భట్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అడ్మిరల్ హరి కుమార్ మాట్లాడుతూ 2047 నాటికి భారత నౌకాదళం స్వావలంబన సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లక్ష్య సాధనలో పరిశ్రమలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. స్వావలంబన అంటే భారతదేశంలోని ప్రతి నౌక, జలాంతర్గామి, విమానాలు, ఆయుధ వ్యవస్థను తయారు చేయడమన్నారు. నేవీ చీఫ్ మాట్లాడుతూ భారత నావికాదళం స్వయం సమృద్ధిగా మారడానికి కట్టుబడి ఉందన్నారు. 2047 నాటికి పూర్తిగా స్వావలంబన సాధిస్తామని, ఇందుకు పరిశ్రమల సహకారం అవసరమని ప్రభుత్వానికి చెప్పినట్లు తెలిపారు. స్వావలంబన జాతీయ దృక్పథానికి అనుగుణంగా దేశంలో మన సొంత ఆయుధ వ్యవస్థలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని బలోపేతం చేస్తోందని నేవీ చీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన డిఫెన్స్ షిప్ రంగంలో సాధించిన పురోగతిని ఆయన వివరించారు.

# మేడారం భక్తులకు టీఎస్ఆర్టీసీ బిగ్‌షాక్.. బస్సుల్లో కోళ్లు, గొర్రెలకు ప్రవేశం లేదు



హైదరాబాద్ : మేడారం మహాజాతర వెళ్లే భక్తులకు టీఎస్ఆర్టీసీ షాక్ ఇచ్చింది. మేడారం బస్సుల్లో కోళ్లు, గొర్రెలు, మేకలకు ఎంట్రీ లేదని టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో మూగజీవాలను తీసుకురాకుండా భక్తులు సహకరించాలని సజ్జనార్ కోరారు. మేడారం జాతర నేపథ్యంలో సజ్జనార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగిం చుకోవాలని కోరారు. మేడారం జాతర నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 6వేలకు పైగా బస్సులను నడుపుతున్నట్లు చెప్పారు. మునుపెన్నడూ లేని విధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని మేడారంలో 15 కిలోమీటర్ల మేర 48 క్యూ లైన్లు ఏర్పాట చేసినట్లు చెప్పారు. మేడారం జాతరలో 15వేల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల పట్ల సేవాభావంతో వ్యవహరించాలని ఎండీ సజ్జనార్ సూచించారు.

# మేడారానికి భక్తులు వెల్లువ...

## సమ్మక్కసారలమ్మను దర్శించుకున్న పొంగులేటి

ములుగు: రెండు సంవత్సరాల కొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర అద్భుతంగా జరుగుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న అనంతరం పొంగులేటి



మీడియాతో మాట్లాడారు. 70 రోజుల క్రితం మార్పు కోసం ప్రజల దీవెనతో సమ్మక్క, సారక్క తల్లుల దీవెనలతో తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కనీ వినీ ఎరుగని రీతిలో జాతర జరుగుతుందని కొనియాడారు. ఇప్పటివరకు దాదాపు 50 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శనం చేసుకోవడం జరిగిందని, ఒక పక్క అసెంబ్లీ నడుస్తున్న భక్తుల సౌకర్యం కోసం మంత్రి సీతక్క నిత్యం జాతర పనులను పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు చేశారని, అంటే ప్రభుత్వానికి, ప్రజలు, భక్తుల పట్ల ఎంతో చిత్త శుద్ధి ఉందో తెలుస్తుందని మెచ్చుకున్నారు.

గత ప్రభుత్వం మేడారం జాతరకు 75 కోట్లు ఖర్చుపెడితే ఈ ప్రభుత్వం నష్టాలలో ఉన్నా రూ. 110 కోట్లు మంజూరు చేసిందని, ఈ నెల 21 నుంచి 26 వరకు ఘనంగా జాతర నిర్వహిస్తున్నామని, ఇంకా 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారని, భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు. గత ప్రభుత్వంలో 3వేల బస్సులు నడిపితే, ఈ ప్రభుత్వంలో 6వేల ఆర్టిసి బస్సులు జాతరకు నడుపుతున్నామని, ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, జీరో టిక్కెట్టుపై ఇప్పటి వరకు 17 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని స్పషటం చేశారు. జాతర నిర్వహణకు 16 వేల మంది అధికారులు పనిచేస్తున్నారని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి 4 వేల మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించామని, గతం మేడారం జాతరపై అనుభవం ఉన్న ఐదుగురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని పొంగులేటి పేర్కొన్నారు. జాతరకు అనుసంధానమయ్యే సుమారు 270 కిలో మీటర్ల రోడ్లు నూతనంగా నిర్మించామని పేర్కొన్నారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని, ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని,



ప్రజల సౌకర్యార్థం మంచి నీరు, టాయ్ లెట్ లు వేల సంఖ్యలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. నాలుగు రోజులలో 2 కోట్ల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని, భక్తులు అధికారులకు సహకరించి నిదానంగా దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకోవాలని పొంగులేటి కోరారు. గత ప్రభుత్వంలో నష్టపోయిన కోరికలను రాబోయే 5 సంవత్సరాలలో సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో నెరవేరాలని అమ్మవార్లను కోరుకుందామని భక్తులకు పిలుపునిచ్చారు.



# నేను బిజెపిలో చేరడం లేదు: కమల్‌నాథ్

న్యూఢిల్లీ: తాను బిజెపి పార్టీలో చేరడం లేదని సీనియర్ కాంగ్రెస్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ తెలిపారు. గత రెండు మూడు రోజులుగా కమల్ నాథ్.. బిజెపిలో చేరబోతున్నట్లు జోరుగా ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పార్టీ మారడంపై కమల్ నాథ్ స్పందించారు. తాను బిజెపిలో చేరుతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, కాంగ్రెస్ లోనే కొనసాగుతానని వెల్లడించారు. సోమవారం కమల్ నాథ్ ఢిల్లీలో..ఎఐసిసి చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలతో భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను బిజెపిలో చేరుతున్నట్లు కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. తాను కాంగ్రెస్ లోనే ఉంటానని స్పష్టం చేశారు.

# ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తున్న సింగరేణి

హైదరాబాద్: సింగరేణి తెలంగాణకే పరిమితం కాకుండా, ఇతర రాష్ట్రాల్లోనూ బొగ్గు గనులు చేపట్టాలన్న రాష్ట్ర లక్ష్యంతో సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇతర రాష్ట్రాల్లోని లాభసాటియైన బొగ్గు బ్లాకులను చేపట్టాలని నిర్ణయించిన నేపథ్యంలో సింగరేణి సంస్థ ప్రతిపాదనల మేరకు కేంద్ర బొగ్గు మంత్రి త్వశాఖ ఒడిశా రాష్ట్రంలో నైనీ అనే లాభదాయకమైన బొగ్గు బ్లాకును కేటాయించింది. దీంతో సింగరేణి ప్రతినిధులు ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను స్వయంగా కలిసి బొగ్గు తవ్వకాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఒడిశా రాష్ట్రంలో సింగరేణికి కేటాయించిన నైనీ బొగ్గు బ్లాకులో 455 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయి. నైనీ బొగ్గు బ్లాకు నుండి ఏడాదికి 100 లక్షల టన్నుల బొగ్గు తీయడం కోసం ప్రణాళిక సిద్ధం చేసి అన్ని అనుమతులను ఇప్పటికే సంస్థ సాధించింది. అంతే కాకుండా ఇటీవలనే ఈ బొగ్గు గనికి సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయంలో స్థానిక ప్రజలు తమ పూర్తి సానుకూలతను తెలిపారు. ఈ ఏడాది చివరకు ఈ గని నుంచి 60 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయనున్నారు. తర్వాత ప్రతి సంవత్సరం 100లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయనున్నారు. పవర్ డంపర్, సర్ఫేస్ మైనర్ విధానం బొగ్గు తవ్వనున్న ఈ ఓపెన్ కాస్ట్ గనిలో మరో 1200 మంది ఔట్ సోర్సింగ్ మరో 1200 మంది ఔట్



సోర్సింగ్ ఉద్యోగులకు ఉపాధి కల్పించ అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాక్ సంబంధించి స్టేజ్- 1, స్టేజ్-2 అనుమతులు సాధించడంలో సంస్థ ఉన్నతాధికారులు గని అనుమతులపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ను కలిసి సహకారం కోరారు. నైనీ బొగ్గు బ్లాకు నుండి ఉత్పత్తి అయిన బొగ్గును హండప్ప రైల్వే సైడింగ్ వరకు అక్కడ నుండి రైలు మార్గం ద్వారా రవాణాకు 6 పూర్తి చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇక్కడ నుంచి 60 లక్షల టన్నుల బొగ్గు, తల సంవత్సరాలలో ఏడాదికి 100 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది.

# నవాజ్‌కు 'నో' చెప్పిన బిలావల్



- అధికారం పంపకం సూత్రానికి నిరాకరణ
- ప్రధాని పదవిపై నవాజ్ పార్టీ ప్రతిపాదన
- ప్రజల తీర్పును మన్నిస్తామన్న పిపిపి నేత?

కరాచీ : పాకిస్తాన్‌లో అధికారం పంచుకోవడానికి సంబంధించి మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ పార్టీ (పిఎంఎల్ ఎన్) చేసిన ప్రతిపాదనకు తాను 'నో' చెప్పినట్లు పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి) చైర్మన్ బిలావల్ భుట్టో జర్దారీ వెల్లడించారు. ప్రధాని పదవిని పిపిపి, పిఎంఎల్ (ఎన్) పంచుకోవాలనే సూత్రాన్ని తాను నిరాకరించానని, ప్రజల తీర్పు లేకుండా అత్యున్నత పదవిని చేపట్టాలని తాను కోరుకోవడం లేదని బిలావల్ స్పష్టం చేశారు. 35 ఏళ్ల పాకిస్తాన్ విదేశాంగ శాఖ మాజీ మంత్రి బిలావల్ పిపిపి ప్రధాని అభ్యర్థి.

అయితే, ఈ నెల 8 నాటి ఎన్నికలలో ఆయన పార్టీ జాతీయ అసెంబ్లీలో54 సీట్లతో మూడవ స్థానంలో వచ్చింది. జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ (పిటిఐ) మద్దతు ఉన్న స్వతంత్ర అభ్యర్థులు, నవాజ్ షరీఫ్‌కు చెందిన పిఎంఎల్ (ఎన్) గెలుచుకున్న సీట్ల కన్నా 90కి పైగా సీట్లకు పిపిపి వెనుకబడి ఉంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ఏ పార్టీకైనా పోటీ జరిగిన 265 సీట్లలో 133 సీట్లు లభించాలి. 266 స్థానాలు ఉన్న జాతీయ అసెంబ్లీలో ఎన్నికలు 265 స్థానాలకు మాత్రమే జరిగాయి. ఎన్నికల అనంతరం పొత్తు పెట్టుకున్న పిపిపి, పిఎంఎల్ (ఎన్) అగ్ర నాయకత్వాల మధ్య పలు దఫాలు సమావేశాలు జరిగినా అధికారం పంపకం సూత్రంపై రెండు పార్టీలూ ఏకాభిప్రాయానికి రాలేకపోయాయి. సింధు రాష్ట్రంలో పిపిపి ఎన్నికల విజయం సందర్భంగా థట్టాలో 'యౌమ్ ఇ తషాకర్' (ధన్యవాదాల రోజు) ర్యాలీలో బిలావల్ ప్రసంగిస్తూ, 'తమ (పిఎంఎల్ ఎన్)ను మూడు సంవత్సరాల పాటు ప్రధాని పదవిలో ఉండనివ్వాలని, తక్కిన రెండు సంవత్సరాలకు మీరు ప్రధాని పదవి స్వీకరించవచ్చునని ఆ పార్టీ నాతో చెప్పింది' అని తెలియజేశారు. ఇందుకు తాను 'నో' చెప్పానని, ఈ విధంగా ప్రధానిని కావాలని తాను కోరుకోవడం లేదన్నానని, తాను ప్రధాని కావాలంటే పాకిస్తాన్ ప్రజలు ఎన్నుకున్న తరువాతేనని స్పష్టం చేశానని బిలావల్ తెలిపారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com